



కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన పరీక్షిస్తున్న రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, చిత్రంలో కలెక్టర్ విపి గౌతమ్, మేయర్ పునుకొల్లు నీరజ. జిల్లా వైద్యాధికారి మాలతి




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

గురువారం | 09 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 12


## ప్రపంచంలోనే అతిపెద్ద కంటి స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహణ

- 100 పని దినాల్లో, దాదాపు 5 నెలల పాటు కంటి వెలుగు
- లక్షలాది మందికి కంటి సంబంధ వ్యాధులకు చికిత్స
- రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

9 లో

## భద్రాచలానికి మళ్లీ పరాభవం

రామయ్య దేవాలయానికి మంజూరు చేసిన రూ. వంద కోట్ల నిధుల విడుదలలో జాప్యం

- కొండగట్టు అంజన్నకు రూ.100 కోట్లు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం

3 లో

## పురుగుల మందు తాగి దంపతుల ఆత్మహత్య

### ఆలస్యంగా వెలుగులోకి...



**మధిర, ఫిబ్రవరి 8(మనం న్యూస్):** మధిర మండల పరిధిలోని మాటూరు విద్యానగర్ కాలనీకి చెందిన పుట్టా నాగేశ్వరరావు(40) -శ్రీకళ భార్యాభర్తలు ఇరువురు మంగళవారం వత్సవాయి మండలం వేములనరం గ్రామం వద్ద గల శుభాబుల తోటలోకి వెళ్లి శీతల పానీయంలో పురుగుమందు కలుపుకొని తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

ఈ విషయం బుధవారం వెలుగులోకి వచ్చింది. మృతి చెందిన దంపతులకు ఇద్దరు మగ పిల్లలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## హామీలకే పరిమితమా...

- విఆర్ఏలకిచ్చిన హామీ ఏమైంది సారూ...
- మునుగోడు ఎలక్షన్ పోయే...
- జనవరి 10 పాయె..
- బడ్జెట్ సమావేశాల్లోనూ మొండిచేయి..
- విఆర్ఏల్లో ఆగ్రహం
- మరో కార్యాచరణకు సన్నద్ధం



వివరాలు4లో..

# పోడు భూముల పట్టాల జారీకి చర్యలు

- సాంఘీక సంక్షేమ శాఖ కమీషనర్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పోడు భూముల ప్రత్యేక అధికారి డాక్టర్ యోగితా రాణా
- ఇరు జిల్లాల కలెక్టర్లతో సమీక్ష



**ఖమ్మం, ఫిబ్రవరి 8 (మనం బ్యూరో):** పోడు భూముల పట్టాల జారీకి చర్యలు చేపట్టాలని సాంఘీక సంక్షేమ శాఖ కమీషనర్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పోడు భూముల ప్రత్యేక అధికారి డా. యోగితా రాణా అన్నారు. బుధవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు, రెవిన్యూ అధికారులు, అటవీ అధికారులతో అటవీ హక్కు పత్రాల జారిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు భూముల సమస్యలకు పరిష్కారం లభించనుందని అన్నారు. పోడు భూముల్లో సాగు చేస్తున్న వారి నుండి దరఖాస్తులు స్వీకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేసి, గ్రామ సభలు చేపట్టి, అర్హులైన వారికి పట్టాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో పోడు భూములకు సంబంధించి షెడ్యూల్ తెగలకు వారి నుండి 9,507 దరఖాస్తులు 25,515 ఎకరాల్లో హక్కు పత్రాల కొరకు వచ్చాయన్నారు. క్షేత్ర స్థాయిలో సర్వే, విచారణ అనంతరం గ్రామ సభలు నిర్వహించి, తీర్మాణం చేపట్టి, అట్టి తీర్మానాలు డివిజన్ స్థాయిలో ఎస్డిఎల్సి పంపుట, అక్కడ ఆమోదం తదుపరి, జిల్లా స్థాయిలో జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీకి సిఫారసు చేయుట జరిగిందని ఆమె అన్నారు. షెడ్యూల్ తెగలకు సంబంధించి 6,989 దరఖాస్తుదారులు 11,462.32 ఎకరాలపై, అదనపు ప్యాచుల కొరకు 2,598 దరఖాస్తులు 2,535.35 ఎకరాలకు, మొత్తంగా 13,997.67 ఎకరాల్లో స్వాధీనంలో ఉన్నారన్నారు. గ్రామ సభలో 6,795 దరఖాస్తులు, 2,556 అదనపు ప్యాచ్ లు మొత్తంగా 13,656.95 ఎకరాలకు సిఫారసులు చేసినట్లు ఆమె తెలిపారు. పూర్తయ్యాయన్నారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఇప్పటివరకు 3,315 దరఖాస్తులు 4,359.38 ఎకరాలకు గాను ఆమోదించినట్లు తెలిపారు. జిల్లా స్థాయి సమావేశంలో అన్ని దరఖాస్తులపై పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అభ్యంతరాలుంటే పరిశీలించి, ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని ఆమె తెలిపారు. సమీక్ష లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు, పరిశీలనలు, గ్రామసభ లో సిఫారసుపై సమీక్షించారు. సమావేశంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు వి.పి. గౌతమ్, అనుదీప్, భద్రాచలం ఐటీడీఏ పీవో గౌతమ్ పోట్రూ, ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఖమ్మం అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లాల రెవిన్యూ, అటవీ అధికారులు పాల్గొన్నారు.

# ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకున్న ఎంపీ నామ




**- జేపీసీ వేయాలని ప్రధాని సమక్షంలోనే నామ డిమాండ్**
**- సభ నుంచి పార్టీ ఎంపీలతో నామ వాకౌట్**
**- ఊహించని పరిణామంతో సీటులోనే కూర్చుండిపోయిన మోదీ**
**- బీఆర్ఎస్ పట్టుతో అట్టుడికిన పార్లమెంట్**
**- గాంధీ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన**

**ఖమ్మం, ఫిబ్రవరి 8 (మనం బ్యూరో) :** అదానీ అంశాన్ని తేల్చాల్చిందేనంటూ లోక్ సభలో ప్రధాని మోదీ ప్రసంగాన్ని బీఆర్ఎస్ నాయకులు నామ నాగేశ్వరరావు పార్టీ ఎంపీలతో కలసి అడ్డుకోవడంతో లోక్ సభ దద్దరిల్లింది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మాట్లాడేందుకు ప్రధాని మోదీ సిద్ధపడగా, ఉన్న పలంగా ఎంపీ నామ అదానీ అంశాన్ని ప్రధాని సమక్షంలోనే గట్టిగా లేవనెత్తారు. కీలకమైన అదానీ హిండెన్ బర్గ్ అంశం పై సంయుక్త పార్లమెంటరీ కమిటీని నియమించాలని, సభలో చర్చించాలని నామ బిగ్గరంగా అరుస్తూ ప్రధానిని డిమాండ్ చేసి, పట్టుబట్టారు. కాగా నామ మాట్లాడుతున్న సమయంలో ప్రధాని మోదీ సీటులోనే కూర్చుండిపోయారు. దీంతో స్పీకర్ నుంచి సరైన సమాధానం రాకపోవడంతో నామ పార్టీ ఎంపీలతో కలసి సభ నుంచి వాకౌట్ చేసి, బయటకు వెళ్ళిపోయారు. ఊహించిన పరిణామంతో స్పీకర్ వెంటనే బీఆర్ఎస్ ఎంపీలను అడ్డుకోవడం గమనార్హం. కాగా అదానీ వ్యవహారంపై బుధవారం పార్లమెంట్ ఉభయ సభలు అట్టుడికాయి. ఈ అంశంపై బీఆర్ఎస్ ఎంపీలు పెద్ద ఎత్తున చర్చకు పట్టుబట్టడడంతో పాటు సంయుక్త పార్లమెంటరీ కమిటీని నియమించాలనే డిమాండ్ తో పార్లమెంట్ ఉభయ సభలు దద్దరిల్లాయి. బీఆర్ఎస్ ఎంపీలు ఈ అంశాన్ని తీవ్రంగా లేవనెత్తారు. తొలుత ఉభయ సభల్లో బీఆర్ఎస్ వాయిదా తీర్మానాల కోసం నోటీసులు అందజేశారు. వాటిపై చర్చకు కేంద్రం నిరాకరించడంతో ఉభయ సభల్లో బీఆర్ఎస్ ఎంపీలు విపక్షాలతో కలిసి, ఆందోళన చేశాయి. అదానీ అంశంపై మోదీ సర్కార్ నోరు మెదపకపోవడంతో బీఆర్ఎస్ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కేంద్రం వైఖరికి నిరసనగా నిరసన వ్యక్తం చేసి, ఉభయ సభలను వాకౌట్ చేసి, బయటకు వచ్చారు. అనంతరం పార్లమెంట్ ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ప్లకార్డులతో ఆందోళన నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఐదు రోజులుగా అదానీ - హిండెన్ బర్గ్ నివేదిక అంశంపై చర్చ కోరుతూ ఉభయ సభల్లో బీఆర్ఎస్ వాయిదా తీర్మానాలు అందజేస్తూ చర్చకు పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లోక్ సభ నాయకులు నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ అదానీ హిండెన్ బర్గ్ వ్యవహారంపై సత్వరమే సంయుక్త పార్లమెంటరీ కమిటీని నియమించి, విచారించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్రం ఉద్దేశపూర్వకంగానే కాలయాపన చేస్తూ , వెనుకడుగు వేస్తుందన్నారు. కేంద్రం తీరుకు నిరసనగానే ఉభయ సభలను వాకౌట్ చేశామన్నారు. అదానీ అంశంపై చర్చ జరిపేంత వరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాము ప్రజా ప్రతినిధులమని, ప్రజలకు నష్టం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని, అందుకే అదానీ అంశంపై చర్చకు పట్టుబడుతున్నామని నామ స్పష్టం చేశారు.

# బిల్లులు ఎగవేసే ధోరణిలో సైడాక్స్ సంస్థ

**- పనులు చేయించుకుంటారు బిల్లులు ఎగవేస్తారు**
**- జులుం ప్రదర్శించిన సంబంధిత సంస్థ వారు**
**- పోలీస్ స్టేషన్ మెట్ల ఎక్కిన సదరు కాంట్రాక్టర్**

SRK-SAIDAX Joint Venture

**మణుగూరు, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పినపాక మండలాల సరిహద్దులోని భద్రాద్రి, థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణ దశలో ఉన్నప్పుడు సైడాక్స్ సంస్థ కు నిర్మాణ పనుల టెండరు వచ్చింది సదరు కంపెనీ స్థానిక కాంట్రాక్టర్ ను సంప్రదించి సంబంధిత పనులకు సబ్ కాంట్రాక్టు గా పనులను అప్పగించింది. తదుపరి స్థానిక కాంట్రాక్టర్ అయినా తనకు అప్పగించిన పనులను పూర్తి చేసి చాలా ఏళ్ల గడుస్తున్నా తనకు రావలసిన నగదును ఇవ్వమని చాలాసార్లు సంస్థ చుట్టూ తిరిగిన ఏదో ఒక సాకుతో తిప్పి పంపుతున్నారు. సదరు సంస్థ ప్రధాన కార్యాలయము హైదరాబాదులో ఉందని తెలుసుకొని అక్కడికి వెళ్ళగా సంస్థ జనరల్ మేనేజర్ రవి, జగదీష్ కలవగా తన పని చేసిన పనుల నిమిత్తం రావలసిన నగదు 90 లక్షలు గురించి అడగగా ఆసభ్య పదజాలంతో మాట్లాడుతూ జులం ప్రదర్శించి కార్యాలయం నుంచి బయటకు నెట్టేశారు. ఈ విధంగా సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన సంస్థలు ఎన్నో పవర్ ప్లాంట్ నందు పనులు చేస్తున్నాయి స్థానిక కాంట్రాక్టులతో పనులు చేయించుకొని వారికి రావలసిన బిల్లులను ఎగవేసే దూరంలో నడుచుకుంటున్నారు. స్థానిక కాంట్రాక్టర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా సంస్థ వారు స్పందించి న్యాయం జరుగుతుందో లేదో వేచి చూడాలి.




# ఉచిత క్యాన్సర్ పరీక్ష అవగాహన సదస్సు

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 8(మనం న్యూస్) :** గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి సహకారం తో సుడా డైరెక్టర్ షేక్ ముక్తార్ సారథ్యం లో ఖమ్మం పాత మున్సిపాలిటీలో ఉచిత క్యాన్సర్ పరీక్ష, అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార హాజరై ప్రారంభించారు. ఈ సదర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, గ్రేస్ సర్వీస్ సొసైటీ వారు చేస్తున్నా సేవలను కొనియాడారు. ఇటువంటి ఖరీదు అయిన వైద్య పరీక్షలు ప్రజలకు ఉచితం గా అందించడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ వైద్య శిబిరంలో ఉచితం గా బి.పి, షుగర్ పరీక్ష , ఎక్స్ రే, క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన ఖరీదైన పాప్ స్మియర్ మరియు మమోగ్రఫీ పరీక్షలు చేసి నిపుణత కలిగిన డాక్టర్లుచే చికిత్స చేయించి ఉచితంగా మందులు పంపణీ చేయడం జరిగింది. సుమారు 250 మంది కి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపణీ చేయడం జరిగింది. మరియు క్యాన్సర్ పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్. పి లు, అంగనవాడి టీచర్స్ ధనలక్ష్మి, సాహెరా, తోడేటి నాగమణి ఫరజానా,ఆశ వర్కర్స్, వార్డు జవాన్ బి. ఫణి కుమార్ పాల్గొన్నారు.

# దళితులపై ఆధిపత్య కులాల దాడులు నశించాలి

## ఎస్సీ , ఎస్టీ , బిసి మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన

**ఖమ్మంటౌన్, ఫిబ్రవరి 8(మనం న్యూస్) :** ఖమ్మం నగరంలో బుధవారం జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ , ఎస్టీ , బిసి మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో దళితులపై ఆధిపత్య కులాల దాడులు నశించాలి అని నిరసన తెలియజేశారు . అనంతరం ఐక్యవేదిక చైర్మన్ మరియు కన్వీనర్లు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత ఆధిపత్య కులాలు చేస్తున్నటువంటి దాడులు దాడిని నిత్య కృత్యమైనవి మొన్న న్యాయవాద దంపతులపై జరిగిన దాడి మరువకముందే నిన్న సమత అనే ప్రభుత్వ ఉద్యోగిని మానసిక వేధింపులకు గురిచేసి ఆత్మహత్య ప్రయత్నానికి పూరి కొలిపిన వైనం వెలుగులోకి వచ్చిందని . నేడు రేపు ఏమి జరుగునో ఏమేమి జరుగునో అని అన్నారు . అణగారిన వర్గాలు ఆందోళనలో జీవితాన్ని వెల్లదీస్తున్నారు . ఈ దాడులపై ఇకనైనా జిల్లా పరిపాలన యంత్రాంగం దృష్టిసారించి నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు . మరొక సంఘటన భవిష్యత్తులో జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు



. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు , కన్వీనర్ గుంతెటి వీరభద్రం మరియు నాయకులు అబ్దుల్ రహమాన్ , పద్మాచారి , బద్రునాయక్ , పెరుగు వెంకటరమణ , ఆర్పీఎఫ్ పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ నకరికంటే సంజీవరావు , మాల మహానాడు నాయకులు కట్టే సుధాకర్ , దాసరి శ్రీనివాస్ , ఆందోని , ముప్ప మంగయ్య , తోగర రమేష్ , జంగిపల్లి రవి , ఉపేంద్ర నాయక్ , రమ్య , రావుల వెంకట్ , అఖిల్ , రావుల వెంకటేశ్వర్లు , షేక్ మస్తాన్ , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , ప్రణయ్ , వీరన్న నాయక్ , మెట్ట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

# దేవాదాయ అధికారిని సమతను పరామర్శించిన శ్రీనివాస్ గౌడ్

**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 8(మనం న్యూస్) :** మంగళవారం ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా అధికారిని సమతను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బిఎస్పి ఖమ్మం అసెంబ్లీ ఇన్చార్జి అయితగాని శ్రీనివాస్ గౌడ్ పరామర్శించారు. జరిగిన విషయాన్ని సమత కుటుంబ సభ్యులను అడుగగా, బెల్లం వేణు గత రెండు సంవత్సరాలుగా ఆమెను వేదనకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. తీర్థాలలోని దేవాదాయ భూములను ఆక్రమించే ప్రయత్నాన్ని అడ్డుకున్నందుకే ఆమెపై వేణు కక్ష కట్టినట్లు తెలిపారు. గతంలో కూడా ఆయా గ్రామాలకు చెందిన తమ పార్టీ నాయకులతో దురుసుగా ప్రవర్తించేలా చేశాడని, చీరను గుంజి అవమానానికి గురి చేశారని తెలిపారు. ఈ రెండు



సంవత్సరాలుగా ఆమెపై జరుగుతున్న ఈ వేధింపులకు తట్టుకోలేకే ఆమె ఆత్మహత్యా యత్నానికి పాల్పడిందని పేర్కొన్నారు. అధికార పార్టీలో ఆధిపత్య కులాల నాయకులు మహిళా అధికారిని పట్ల ఈ విధంగా ప్రవర్తించడమనేది దృతరాష్ట్ర పాలనను గుర్తుచేస్తుంద న్నారు. బహుజనులు ఇకనైనా మేల్కొని ఆధిపత్య కులాల నాయకులకు వత్తాసు పలకకుండా బహుజనులంతా ఏకమై బహుజన రాజ్యం నిర్మించడంలో నిమగ్నమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి వీరాస్వామి, పాలేరు అసెంబ్లీ ఇన్చార్జి బుర్ర ఉపేందర్, మహిళా నాయకురాలు మంజుల, 4వ డివిజన్ అధ్యక్షులు పెసరమళ్లీ రవీందర్, రాజయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అల్లిక అరెస్ట్‌కు ఖండన

**ఖమ్మం, ఫిబ్రవరి 8(మనం న్యూస్) :** యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, బిసి రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచాలని ప్రభుత్వాని డిమాండ్ చేస్తు జరుగుతున్న అసెంబ్లీ ముట్టడి కి మద్దుతు ఇస్తున్న బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు అల్లిక.వెంకటేశ్వరరావు ను ఖమ్మం పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయం అని బహుజన సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.వీరస్వామి అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల్లో బహుజనులకు అనేక హామీలు ఇచ్చి అమలుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు.ఖమ్మం జిల్లాలో బహుజన ఉద్యమాన్ని,బహుజ హక్కుల కోసం పోరాడుతున్న అల్లిక. వెంకటేశ్వరరావు ను పోలీసులు అక్రమంగా నిర్బంధం చేయడం అన్యాయం అన్నారు. బహుజన ఉద్యమాన్ని కేసీఆర్ ప్రభుత్వం అణిచివేయడం, అక్రమ కేసులు పెట్టడం ప్రజలు,ప్రజాస్వామిక వాదులు, బహుజన ఉద్యమం శ్రేయభిలాషులు అందరూ ఖండించాలని కోరుతున్నామన్నారు.



# భద్రాచలానికి మరలా పరాభవం

**– రామయ్య దేవాలయానికి మంజూరు చేసిన రూ.100 కోట్లు నిధులు విడుదలలో జాప్యం**
**– కొండగట్టు అంజన్నకు రూ.100 కోట్లు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం**
**– ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు, రామభక్తులు**


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
Special Development Fund – Assurance of the Hon'ble Chief Minister – According Administrative sanction for an amount of Rs.100.00 Crore for development of Kondagattu Anjaneya Swamy Temple, Muthyampet village, Mallial (M), Jagtial District under the Scheme Special Development Fund for Welfare and Development Activities for the year 2022-23 – Orders – Issued.
PLANNING (VI) DEPARTMENT
G.O.Rt.No.49 Dated:07-02-2023
CMO Ref.No.CMO/Secy/07/CM assurance/2023, dated 07.02.2023 from Secretary to Hon'ble Chief Minister.
* * *
ORDER
In the reference read above, it is informed that to sanction an amount of Rs.100.00 Crore for development of "Kondagattu Anjaneya Swamy Temple" Muthyampet village, Mallial (M), Jagtial District" under Scheme Special Development Fund for Welfare and Development Activities for the year 2022-23 as per assurance of Hon'ble CM.
2. In pursuance of the orders issued in the reference read above, Government after careful examination, hereby accord administrative sanction for an amount of Rs.100.00 Crore for development of Kondagattu Anjaneya Swamy Temple, Muthyampet village, Mallial (M), Jagtial District under the Scheme Special Development Fund for Welfare and Development Activities for the year 2022-23.
3. The District Collector, Jagtial shall take necessary action to furnish the of developmental works of Kondagattu Anjaneya Swamy Temple within sanctioned amount.
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
K. RAMAKRISHNA RAO
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT
To
The Secretary to Revenue (Endowment) Department.
The District Collector, Jagtial.
The Chief Planning Officer, Jagtial District.

**భద్రాచలం, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొలిసారి ముఖ్యమంత్రి హోదాలో శ్రీరామ నవమికి భద్రాచలం విచ్చేసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం అభివృద్ధి కొరకు 100 కోట్లు మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్న 100 రూపాయలు కూడా నిధులు మంజూరు చేయలేదు. నిధులు మంజూరు అవుతాయి, దేవాలయం అభివృద్ధి చెంది ఆధ్యాత్మిక పట్టణం అభివృద్ధి చెందటంతో పాటు స్థానిక వ్యాపార వర్గాలకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని అందరూ భావించారు. సంవత్సరాలు గడుస్తున్న తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ దేవాలయం అభివృద్ధి కి నిధులు మంజూరు చేయటం లేదు. గత సంవత్సరం వరద సమయంలో భద్రాచలం విచ్చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ రామాలయం అభివృద్ధికి మంజూరు చేసిన 100 కోట్లు నిధులు విడుదల చేస్తామని అలాగే వరద బాధితుల పునరావాస కోసం కాలనీలా నిర్మాణాలకు 1000 కోట్లు కూడా మంజూరు చేశారు. ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల చేయటం లేదు. రామదాసు ఆలయం నిర్మాణం చేపట్నుంచి తానిషా రాజు నుంచి గత ముఖ్య మంత్రి వరకు శ్రీరామ నవమికి రాజు స్థానంలో ఉండే ముఖ్యమంత్రి వచ్చి స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను అందించే సాంప్రదాయని కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ గాలి వదిలేశారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయానికి వందల కోట్లు ఖర్చుపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవాలయానికి ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయకపోవడం పట్ల రామ భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధి కొరకు 100 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తు జివో జారి చేసిన తెలంగాణ ప్రభుత్వం. భద్రాచలం రామాలయం పై ఎందుకు ఇంత వివక్ష చూపిస్తుందో అర్థం కాని పరిస్థితి.

# నిఘా నిద్రపోతుంది

**– అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న అధికారులు**
**– పట్టపగలే అక్రమ ఇసుక తరలిస్తున్నా చర్యలు శూన్యం**



**భద్రాచలం, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** భద్రాచలం పట్టణంలో అక్రమ ఇసుక సరఫరా చేస్తున్న ఇసుక స్మగ్లర్లకు అధికారులు కొమ్ముకాస్తున్నారు అనే ఆరోపణలు వ్యక్తం అవుతున్న అధికారులు చర్యలు తీసుకోవడంలో మేనమేషాలు లెక్కిస్తున్నారు. అధికారుల అండదండతోనే ఇసుక అక్రమ రవాణా పట్టణంలో జోరుగా సాగుతుందని ప్రజలు ప్రజాసంఘాలు ఆరోపిస్తున్న అధికారులు దృష్టి పెట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. గత కొన్ని నెలలుగా మీడియాలో వార్త కథనాలు వస్తున్న కనీసం ఒక్క ఇసుక ట్రాక్టర్ ని పట్టుకున్న దాఖలాలు లేవు. నిర్మాణాలు చేపట్టే యజమానుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని ట్రక్కు ఇసుక 5 వేలకు అమ్ముతున్నారు. పక్కనే గోదావరి నది ఉంది. ఇసుక పుష్కలంగా ఉన్నా కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పట్టణంలో ర్యాంప్ నిర్వహణకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. దానిని ఆసరా చేసుకుని అక్రమార్కులు ఇసుక దందాకు తెరలేరు. పట్టణంలో ఇసుక ర్యాంపు ఉన్నట్లయితే వినియోగదారులకి రెండు వేలకే ట్రక్కు ఇసుక జరుగుతుంది. ఇదే కొందరుకు కలిసి వచ్చింది. ఈ దందా పై అధికారుల పాత్ర పై కూడా పాలు అనుమానాలను ఉన్నాయని ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు. భద్రాచలం పట్టణం ప్రధాన రహదారిపైనే ఇసుక ట్రాక్టర్లు అతివేగంగా తిరుగుతున్న ఏ ఒక్క అధికారి అక్రమ ఇసుక రవణాను అరికట్టంలో పూర్తిగా విఫలం చెందారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు అక్రమ ఇసుక దందాను అరికట్టకపోతే అధికారుల పాత్ర పై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు ప్రజా సంఘాలు నుంచి వినిపిస్తున్న వినికిడి. ఇప్పటికైనా భద్రాచలం పట్టణంలోని రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు అక్రమ ఇసుక దందాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గారపాటి దంపతులు



**దమ్మపేట, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో అనారోగ్యంతో ఉన్న కుటుంబానికి మరొకసారి మానవత్వం సాటిన గారపాటి సూర్యనారాయణ అనురాధ దంపతులు .వివరాల్లోకి వెళితే మందలపల్లి ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన చింతలచెరువు అంజలి ప్రకాష్ నగర్ కాలనీ స్కూల్లో చిన్న పిల్లలకు మధ్యాహ్నం వంట చేస్తుంది. ఈ క్రమంలో షుగర్ తక్కువ కావడంతో కళ్ళు తిరిగి కింద పడి కాలు విరిగి పోయి తలకు బలమైన దెబ్బ తగిలి నడవలేని పరిస్థితిలో అవస్థ పడుతున్న అంజలిని ఇప్పటివరకు ఎవరు పట్టించుకోలేదు. విషయం తెలుసుకున్న గారపాటి సూర్యనారాయణ అనురాధ దంపతులు వెంటనే అంజలి ఇంటికి వెళ్లి వారిని ఓదార్చి వారికి మనోధైర్యం చెప్పి వారికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి చేసి ఇక్కడ తగ్గని పరిస్థితులలో ఖమ్మం తీసుకువెళ్లి ఎంపి నామ నాగేశ్వరరావు చొరవతో ఇంకా మెరుగైన వైద్యం అందిస్తామని చెప్పడం జరిగింది ఈ సందర్భంగా అంజలి కుమారుడు భాగ్యరాజు గారపాటి సూర్యనారాయణ అనురాధ దంపతుల రుణం ఎన్నటికీ తీర్చుకోలేము అని తెలియజేశారు.

## నేడు జిల్లాలో పొంగులేటి పర్యటన



**ఖమ్మం, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లాలో గురువారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, రఘునాథపాలెం, ఖమ్మం, కల్లూరు, సత్తుపల్లి పట్టణాలను సందర్శిస్తారన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగే వివాహాది శుభకార్యక్రమాలకు హాజరవుతారని తెలిపారు. కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## కూసుమంచి శివాలయం చైర్మన్‌గా కొక్కిరేణి వీరస్వామి ఏకగ్రీవంగా ఎన్నిక



**కూసుమంచి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** కూసుమంచి మండల కేంద్రంలోని శ్రీ గణపేశ్వ రాలయ (శివాలయం) సన్నిధిలో గణపేశ్వరాలయ నూతన పాలక వర్గ చైర్మన్ గా కొక్కిరేణి వీరస్వామి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా పాలకవర్గ సభ్యుల ను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి. నూతనంగా ఎన్నికైన చైర్మన్. పాలవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది ఈసందర్భంగా నూతన పాలక వర్గానికి కందాల ఉపేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి నారు, ఆలయ కమిటీ అభివృద్ధి కొరకు,అందరూ కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా మహా శివరాత్రి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఇంటూరు శేఖర్. ఎంపీపీ బానోతు శ్రీనివాస్. పార్టీ మండల అధ్యక్షులు వేముల వీరయ్య. ఆశిప్ పాషా. బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొక్కిరేణి సీతారాములు. గుడి చైర్మన్ కొక్కిరేణి వీరస్వామి. గ్రామ సర్పంచి చెన్నా మోహన్ రావు. చెన్న నవీన్ కుమార్. శివ భక్తుడు బాలాజీ నాయక్. ఇంకా ప్రజాప్రతినిధులు. గ్రామ పెద్దలు. పార్టీ నాయకులు. శివ భక్తులు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పుస్తకాల వితరణ



**సింగరేణి కొత్తగూడెం, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** సింగరేణి కాలరీస్ ఎస్సి, ఎస్టి ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం లోగల షెడ్యూల్ తెలగల బాలికల వసతి గృహం నందు విద్యార్థులకు పుస్తకాలు వితరణ చేయుటకు సంస్థ డైరెక్టర్ 'పా' అండ్ ఫైనాన్స్ ఎన్. బలరాం ఐఆర్ఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణి చేశారు. ముందుగా భారతరత్న బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేడ్కర్ సతీమణి రమాబాయి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ 'పా' అండ్ ఫైనాన్స్ ఎన్. బలరాం ఐఆర్ఎస్ మాట్లాడుతూ సింగరేణి ఎన్నో సమాజాహిత కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. అందులో భాగంగా ఈ రోజు షెడ్యూల్ తెలగల బాలికల వసతి గృహం నందు విద్యార్థులకు పుస్తకాలు వితరణ కార్యక్రమం చేపట్టామని అన్నారు. విద్యార్థులలో ఆత్మ న్యూనతా భావం ఉండకూడదు అని అన్నారు. మీ భవిష్యత్తు కు ఈ 10వ తరగతి ఒక పునాది అని, చదువును ఎవరు కూడా దొంగిలించలేరని పేర్కొన్నారు. చదువుతో పాటు సామాజిక స్పృహ కూడా ఉండాలని, దైవం పట్ల భక్తి, తోటి విద్యార్థులతో స్నేహ భావంతో మిలగాలని, వారికి ఏదైనా డౌట్స్ ఉంటే క్లియర్ చేయాలని అన్నారు. హాస్టల్ ఉంటే స్నేహభావం పెంపొందుతుందని, ఇతరులతో ఏదైనా పంచుకోవడం అలవాటౌతుందని, భారతదేశంలో యువత ఎక్కువగా ఉన్నదని, రాబోయే కాలంలో యువతకు మంచి అవకాశాలు ఉంటాయని అన్నారు. అందుకోసం మీరు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని, మహిళలు అన్ని రంగాలలో ముందడుగు వేసి కుటుంబ అభివృద్ధే కాకుండా దేశాభివృద్ధికి తోడ్పడలాని హితవు పలికారు. అనంతరం షెడ్యూల్ తెగల బాలికల వసతి గృహం నందు 8, 9, 10వ తరగతి విద్యార్థులకు పుస్తకాలను మరియు నిఘంటువును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎస్సి, ఎస్టి ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు ,జిఎం పర్సనల్ వెల్ఫేర్ కె. బసవయ్య, జిఎం పర్సనల్ ఐఆర్పిఎంఏ. ఆనందరావు, డిజిఎం పర్సనల్ కె శ్రీనివాస రావు, ఎస్సి,ఎస్టి సంఘం కార్పొరేట్ ఉపాధ్యక్షులు మోరే రమేష్ కుమార్, సాయికృష్ణ, విజేందర్, ఎస్టి సంఘం భాస్కర్ రావు, శ్రీ హాతిరామ్, ఎస్టి బాలికల వసతి గృహ వర్దెన్ అలివేలు మంగ, ఇతర ఎస్సి,ఎస్టి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# హామీలకే పరిమితమా ?

**– వీఆర్ఏలకు ఇచ్చిన హామీ ఏమైంది సారూ..**
**– మునుగోడు ఎలక్షన్ పాయె... జనవరి 10 పాయె..**
**– బడ్జెట్ సమావేశాల్లో కూడా మొండి చేయి**

**మణుగూరు, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెంజిల్లా తెలంగాణ ప్రభుత్వం కొత్త కొత్త పథకాలతో దూసుకుపోతున్న గాని వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోతున్నారు. చాలీచాలని జీతంతో నిజాం కాలం నుండి నేటి వరకు సేవలందిస్తున్న వీఆర్ఏలను పట్టించుకోవడం లేదు. తెలంగాణ ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థ లో వీఆర్ఏల కష్టం ఎంతో ఉంది. తెలంగాణలో వీఆర్ఏలు పే స్కేల్ ఇస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పడంతో వీఆర్ఏలు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకాలు చేసి సంబరాలు జరుపుకున్నారు. తమకు అందిస్తామన్న పే స్కేల్ అందించాలని ప్రభుత్వాన్ని కోరగా వారు ససేమిరా అనడంతో వీఆర్ఏ సంఘాలు రిలే నిరాహార దీక్షకు దిగారు. 80 రోజుల నిరాహార దీక్ష చేస్తున్న క్రమంలో ఎంతమంది వీఆర్ఏలు బతుకు బారంతో వారి తనువు చాలించారు. అనంతరం వీఆర్ఏ సంఘాలను చర్చలకు పిలిచి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చర్చలు జరపరగా కేటీఆర్ హామీ ప్రకారం దీక్షను విరమించారు. ముందుగా మునుగోడు బై ఎలక్షన్స్ అయిపోయాక వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తామని చెప్పింది. తదుపరి జనవరి నెలలో నెరవేరుస్తామని చెప్తూ వచ్చింది. ఇలా రోజుల తరబడి వీఆర్ఏలను మభ్య పెట్టడం ప్రభుత్వానికి పరిపాటిగా మారింది అని చెప్పవచ్చు. నూతన సంవత్సరంలో ఫిబ్రవరి ఒకటో తేదీన తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 23 వేల మంది వీఆర్ఏలు సెక్రటేరియట్ నందు మౌన దీక్షను పాటించారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో నైనా వీఆర్ఏలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేరుస్తారేమో అని వేచి చూసిన వీఆర్ఏలకు మొండి చేయి చూపింది. తెలంగాణ రాష్ట్ర మొత్తం వీఆర్ఏలు చేసిన 80 రోజుల నిరాహార దీక్షలో తమ భవిష్యత్తు ఏమవుతుందో అని భయంతో 68 మంది వీఆర్ఏలు తమ తనువును చాలించారు. వీఆర్ఏల ఇచ్చిన హామీలు పేస్కేల్, వారసత్వ ఉద్యోగాలు, ప్రమోషన్లను నెరవేరుస్తారని వేచి చూస్తున్నారు. కావున తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాల 23 వేల మంది వీఆర్ఏల భవిష్యత్తు ఆలోచించి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చినటువంటి పే స్కేలు వారసత్వ ఉద్యోగాలు, ప్రమోషన్లు ను ఈ హామీలను రాబోవు ఎన్నికలు వచ్చేలోపైన వీఆర్ఏలకు తీపి కబురు చెప్తారేమోనని వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లు అమలు చేయాలని వీఆర్ఏల సంఘం ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



## గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

**– ఎంపీపీ రేగ కాళిక**



**కరకగూడెం, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల యువత చదువుతో పాటు అటల్లోను కూడా ఉత్తమ ప్రతిభతో రాణించాలని ఎంపిపి రేగా కాళిక,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల సోమయ్య అన్నారు. బుధవారం కరకగూడెం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు వివిధ గ్రామాలకు రేగా విష్ణు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా వాలీబాల్ కిట్లు పంపిణి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంతాల యువత క్రీడల్లో నైపుణ్యం పెంపొందించేందుకు ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు క్రీడాకారుల కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.క్రీడాకారులు గ్రామీణ,మండల,జిల్లా,రాష్ట్రాలలో అత్యుత్తమ ప్రతిభను కనభరిచి జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ రేగా కాళిక,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బుడగం రాము,సీనియర్ నాయకులు రేగా సత్యనారాయణ,సొసైటీ డైరెక్టర్ రావుల కనకయ్య,యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్ కుమార్,మండల యూత్ సెక్రటరీ కొమరం శంకర్,సోషల్ మీడియా సభ్యులు గిద్దె సాయికిరణ్,సాధనపల్లి లక్ష్మీనారాయణ,క్రీడాకారులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బచ్చోడుతండా గ్రామంలో కంటివెలుగు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు రెండవ విడత భాగంగా మండల వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో బచ్చోడుతండా గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కేంద్రాన్ని ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలు పట్టణ ప్రాంతాల్లో వైద్య చికిత్స చేసుకోవడంలో అధిక ఖర్చుతో కూడుకున్నదన్ని పేద ప్రజల ఖర్చును నివారించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, ముఖ్యంగా గిరిజన తండా ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ పట్టణ ప్రాంతాలను కార్పొరేట్ వైద్య సంస్థలో ఫీజులు చెల్లించలేక పట్టణ ప్రాంతానికి వేళ్లలేక అనారోగ్యానికి



గురవుతున్నారని కంటి వెలుగు కార్యక్రమాన్ని మార్ముల తండాలలో ఏర్పాటు చేస్తున్నామని, కంటీ వేలుగును మండల పరిధిలోని మార్ముల గ్రామాలలో 100% అమలు చేయడమే మా యొక్క ప్రధాన లక్ష్యామని అన్నారు. ఈ సందర్భంగా గిరిజన తండా ప్రజలకు కంటీ పరిక్షలుచేసీ సంబంధిత సామాగ్రిలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్, సర్పంచ్ బానోత్ బిక్షం నాయక్ ఎంపిటీసీ సభ్యులు పాపా నాయక్, ఎంపీడీవో జయరాం నాయక్, ఏంపీవో రాజేశ్వరి పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా మోటూరి మోహన్ నియామకం

**దమ్మపేట, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, భద్రాద్రి కొత్తగూడెం బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతా రావు, అశ్వా రావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు అశ్వరావుపేట బీఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ యువజన విభాగం అధ్యక్షుడిగా మోటూరి మోహన్‌ను నియమిం చడం జరిగింది. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ నియోజవర్గంలో ఉన్న యువత అందర్నీ కలుపుకొని పార్టీకి ప్రజలకు సేవ చేయాలని మచ్చ నాగేశ్వరావు గెలుపుకు కోసం నియోజవర్గంలో యువత అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా మోటూరి మోహన్ మాట్లాడుతూ తనకు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.



## దేవాదాయ, ధర్మాదాయ శాఖ, ఇన్స్‌పెక్టర్ రెంటాల సమతాను దూషించిన బీఆర్ఎస్ ఖమ్మం రూరల్ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్‌పై ఎస్సీ,ఎస్టీ ఎట్రాసిటీ కేసు పెట్టాలి

**– తక్షణమే అరెస్ట్ చేయాలి**
**– యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ డిమాండ్**

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలం మారెమ్మ గుడి దేవాలయ కమిటీ కాలం పూర్తి చేసుకున్న తరువాత, నూతన కమిటీ ఏర్పాటు విషయంలో, ఆ గుడికి బాధ్యత వహిస్తున్న ఎండోమెంట్ ఆఫీసర్ సమతా 2 నెలల క్రితమే ఎండోమెంట్ ఆఫీస్, గ్రామపంచాయతీ, మండల ఆఫీసులలో నోటీసులు పంపిన విషయం ఆ మండల అధికార పార్టీ ప్రతినిది అయిన బెల్లం వేణుకు చెప్పలేదని, కుల అహంకారం, అధికార పార్టీ అండతో, పాలేరు ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడనని ఉద్రేకపూరితంగా, ఒక బహుజన దళిత మహిళా అధికారిపై, ఆధిపత్య కులం అహంకారంతో సంస్కారం లేకుండా తిట్టడాన్ని యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. జిల్లాలో లేని కుల పిచ్చి, పెరిగిన ఆధిపత్య కుల పెత్తందారుల సంస్కృతిని యూనిటీఆఫ్ మాల ఖండిస్తుంది. ఈ రోజు ఖమ్మం నగరంలో ఒక బహుజన ఉద్యోగసు ్తరాలు, అయిన సమత పై, వేణు అనే అధికార బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు, విచక్షణ కోల్పోయి తీవ్రమైన మానసిక వేధింపులకు గురిచేసి ఆత్మహత్య ప్రయత్నం చేయటానికి కా ర ణ వ ం ఎ న వేణుగోపాల్ ను అరెస్టు చేసి, చట్ట రీత్యా చర్య తీసుకొని కఠినంగా శిక్షించాలని, మరొకసారి ఇలాంటివి పునారావృతం కాకుండా, దళిత బహుజనులకు రక్షణ కల్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూనిటీ ఆఫ్ మాల జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు, గులగట్టు యల్లయ్య, చిలకబత్తిని కనకయ్య, డాక్టర్ ఎం.ఎఫ్ గోపినాథ్ , యూనిటీ ఆఫ్ మాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కందుల ఉపేందర్, గుమ్మడి కనకరాజు, జిల్లా నాయకులు, జాగటి మధు, నల్లపు రమేష్, వినుకొండ రమేష్, గుమ్మడి నర్సయ్య, తదితరులు ఆసుపత్రికి వెళ్లి సూపరిండెంట్ గారిని కలిసి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేసినారు. అలాగే ఐసీయూలో ఉన్న అధికారి సమత వద్దకు పోయి పేషంట్ యొక్క కండీషన్ అడిగి తెలుసుకున్నారు. ఈ కుల ఉన్మాదులపై చర్యలు తీసుకొని యెడల, యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.




## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీపీ

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఉట్లపల్లి గ్రామ పంచాయతీ లోని స్థానిక ఎంపీపీఎస్ పాటశాలను అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజన సదుపాయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పప్పు, సాంబారులు ఇలా ఉంది ఏంటని వంట సిబ్బందిని మందలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను భోజన సదుపాయాన్ని అందించటంలో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్ అని, మన ప్రియతమా నాయకులు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించలనే ఉద్దేశంతో ప్రతి ఒక్క పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అందంగా ఎంతో ఆహ్లాదకరంగా, తీర్చి దిద్దిటానికి మన ఉరు మన బడి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, అశ్వారావుపేట నియోజక వర్గ శాసన సభ్యులు మచ్చా నాగేశ్వర రావు ప్రత్యేక శ్రద్ధతో మన ఊరు మన బడి కార్యక్రమంలో మంజూరీ చేయబడిన నూతన బిల్డింగ్, మరమత్తుల పనుల నిర్మాణ పనులు త్వరగాతిన జరుగుతున్నాయని ఎంపీపీ జల్లిపల్లీ.శ్రీరామమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయనతో పాటు మండల నాయకులు మందపాటి మోహన్ రెడ్డి,పాటశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# గడప గడపకు హాత్ సే హాత్ జోడో యాత్ర

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** పాల్వంచ పట్టణం లోని వెంగళరావు కాలనీ లో టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ హత్ సే హత్ జోడో యాత్రను గడపగడపకు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 3500 కీ.మీ.లు భారత్ జోడో యాత్రను నిర్వహించారని ఆ ముగింపు కు కొనసాగింపుగా కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రతి గడపకు హత్ సే హత్ జొడో యాత్రను ప్రారంభించా మన్నారు.కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ లు ఇద్దరు కలిసి దేశ ప్రజలను,దేశ అభివృద్ధిని నాశనం చేస్తున్నారని,కేంద్ర,రాష్ట్ర ల బడ్జెట్లు లక్షల కోట్లు గా చూపెట్టి ప్రజలకు మాత్రం మొండి చెయ్యి చూపెడుతున్నారని,రైతు, విద్య,వైద్య,నిరుద్యోగ సంక్షేమ బడ్జెట్ గా చెప్పుకునే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరి ఏ ఒక్క వర్గానికి న్యాయ చేయకుండా ప్రజలను వంచిస్తున్నారన్నారు.తెలంగాణ వచ్చాక రాష్ట్రం,ప్రజలు బాగుపడతారు అనుకుంటే కెసిఆర్ కుటుంబం తెరాసా పార్టీ నాయకులు మాత్రమే బాగుపడ్డారని అన్నారు.డబుల్ బెడ్రూమ్ లు లేవు, నిరుధ్యోగ బృతి లేదు,ఉద్యోగాలు లేవు,పంటలకు భీమా లేదు,రైతులకు గిట్టబాటు ధర లేదు,పెన్షన్లు సక్రమంగా రావు,కంటి వెలుగు అని చెప్పి కోట్లాది రూపాయలు అక్రమ మార్గం లో దండుకుంటున్నారు అని,దళిత బంధు దళారుల బంధుగా మారింది



అన్నారు. ఎప్పటికైనా ప్రజలకు మేలు చేసేది కాంగ్రెస్ పార్టీయే అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు,పైడిపల్లి మనోహర్,వీరయ్య చౌదరి, భధ్ధి కిషోర్, వానాపాకుల రాంబాబు, కొండం వెంకన్న గౌడ్, రాము నాయక్ ,శెట్టిపల్లి వెంకట్, చంద్రగిరి సత్యనారాయణ ,బత్తుల వెంకటేశ్వరరావు,బాలు నాయక్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఎం సీనియర్ నాయకులు ఉమ్మినేని లక్ష్మీనారాయణ 12వ వర్ధంతి

**– ఉమ్మనేని సేవా ఫౌండేషన్ ద్వారా పేదలకు నిత్యవసర సరుకులు, దుస్తులు, రైస్ బ్యాగ్ పంపిణీ చేసిన ఫౌండేషన్ ఫౌండర్, సామాజిక సేవకురాలు దామా స్వరూప కోటేశ్వర వారి కుటుంబ సభ్యులు**

**బోనకల్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** మండలంలో గోవిందపురం ఎల్ గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు ఉమ్మినేని లక్ష్మీనారాయణ 12వ వర్ధంతి, సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉమ్మినేని లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు అనంతరం జరిగిన సభలో సిపిఎం బోనకల్ మండల కమిటీ సభ్యుడు ఉమ్మినేని రవి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో సిపిఎం సీనియర్ నాయకులు మాదినేని నారాయణ కారంగుల చంద్రయ్య జొన్నలగడ్డ సునీత మాట్లాడుతూ ఉమ్మినేని లక్ష్మీనారాయణ గోవిందాపురం గ్రామంలో నిరంతరం పార్టీ అభివృద్ధికి పేద ప్రజల సమస్యలపై నిరంతరంగా పనిచేశారని అన్నారు లక్ష్మీనారాయణ సమస్య ఎక్కడుంటే అదితన బాధ్యతగా తీసుకొని అది పరిష్కారం అయ్యేంతవరకు కృషిచేసే వారని గోవిందాపురం గ్రామంలో పార్టీ ఎదుగుదలకు పాటుపడ్డారని అన్నారు లక్ష్మీనారాయణ రైతు సంఘం లో రైతాంగ సమస్యలపై నిరంతరం పనిచేశారన్నారు అంతేకాకుండా గ్రామంలో పార్టీ కార్యదర్శిగా 10 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా పనిచేసే పార్టీ ఎదుగుదలకు కృషి చేశారు అన్నారు అతను అనారోగ్యంతో చనిపోవడం పార్టీకి తీరని లోటని ప్రజల







గుండెల్లో ఎప్పుడూ మెదులుతూ ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కమిటీ సభ్యులు కళ్యాణపు బుచ్చయ్య సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు పార్టీ గ్రామ కన్వీనర్ ఏడూనూతుల లక్ష్మణరావు పార్టీ శాఖ కార్యదర్శి బండి చంద్రరావు పొన్నం రాంబాబు నల్లమోతు వాణి పార్టీ కమిటీ సభ్యులు కళ్యాణపు శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ కొమ్ము కమలమ్మ కోట కాటయ్య పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులు ఉమ్మినేని లక్ష్మీనారాయణ సతీమణి ఉమ్మినేని నాగమ్మ కోడలు ఉమ్మినేని సత్యవతి కూతురు దామస్వరూప అల్లుడు కోటేశ్వరరావు తమ్ముడు ఉమ్మినేని జానకి రామయ్య మరియు బసవమ్మ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు అనంతరం గోవిందపురం ఎల్ గ్రామంలో పేద ప్రజలకు బియ్యం బట్టలు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు ఉమ్మినేని లక్ష్మీనారాయణ మరియు జ్ఞాపకార్థం సందర్భంగా బండారుపల్లి విమలమ్మ గోపయ్య వారి కుటుంబం అత్యంత దుర్భరమైన కళ్ళు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో ఉమ్మనేని లక్ష్మీనారాయణ మరియు వారి కుమారుడు ఉమ్మనేని వెంకట్రావు ల జ్ఞాప కార్థంగా ఏర్పాటు చేసిన ఉమ్మనేని సేవా ఫౌం డేషన్ ఆధ్వర్యంలో బట్టలు నిత్యవసర సరుకులు బియ్యం ఈ సందర్భంగా వారికి అందజేయడం జరిగింది కన్నెపోగు బాబు రెండు కాలు లేక వికలాంగులుగా ఉంటున్న వ్యక్తికి మరియు వారి తల్లి అయిన కన్నెపోగు ఎంకమ్మ కు బట్టల నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగింది అలాగే ఎస్.కె మౌలాలి అలియాస్ వెంకయ్యకు అతను వెన్నుపూస దెబ్బ తినడం వల్ల రెండు కాళ్లు పనిచేయకపోవడంతో వారి వారి కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్న సమయంలో ఉమ్మినేని లక్ష్మీనారాయణ వెంకట్రావు ల ఫౌండేషన్ వారు వారి కుటుంబ సభ్యులు స్వరూప వారి ఇంటి వద్దకు వెళ్లి రైస్ బ్యాగ్ ను అందించి వారికి భవిష్యత్తులో హాస్పటల్ కి అయ్యే కొంత ఖర్చులను కూడా నా వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు సిపిఎం పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# మున్నేరుకు ఇరువైపులా కరకట్ట నిర్మించాలి : సిపిఎం

**గాంధీచౌక్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** ఖమ్మం మున్నేరుకి ఇరువైపులా కరకట్టను నిర్మించాలని సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హిమాం అన్నారు. ఈరోజు 30 డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎర్ర నగేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ ఖమ్మం 3 టౌన్ ప్రాంతంలో సుమారు లక్షన్నర జనాభా నివసించు చున్నారు. మున్నేరుపై ఈ మధ్యనే కేసీఆర్ కొత్త బ్రిడ్జి నిర్మాణం కోసం 1,80 కోట్లను విడుదల చేయడం జరిగింది దానికి పట్టణ ప్రజలందరూ కూడా అలాగే సిపిఎం కూడా హర్షం వ్యక్తం చేయడం జరిగింది. మున్నేరుపై బ్రిడ్జి తో పాటు ఇరువైపులా కరకట్ట నిర్మించాలని కరకట్ట నిర్మించిన తర్వాత పంపిణీల రోడ్డు చివర ట్యాంకు దగ్గర నుండి కాలువ ఒడ్డు ప్రాంతం వరకు మధ్యలో ఆనకట్ట నిర్మించి బోటు షికారు కూడా పెట్టాలని ఆ సందర్భంగా టూరిజం ప్రాంతంగా దాన్ని అభివృద్ధి చేయాలని. కరకట్ట నిర్మించడం వలన చుట్టుపక్కల ప్రజలకు కూడా ఇబ్బంది లేకుండా వర్షాలు కురిసినప్పుడు నీళ్లు రాకుండా ఉంటుందని ఆయన అన్నారు.



వెంటనే కరకట్ట నిర్మాణం పనులు ప్రారంభించాలని అలాగే మున్నేరు బ్రిడ్జి పనులు కూడా వెంటనే ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం 3 టౌన్ నాయకులు రంగు హనుమంతచారి, పెద్దోజు ఉపేంద్ర చారి, మద్ది శ్రీను, పొదిళ్ల రాఘవయ్య, షేక్ కులసనా బేగం తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి

**ఎ్రరుపాలెం, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** వివిధ పత్రికల్లో పని చేస్తున్న ఎర్రుపాలెం అప్డేటెడ్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు అందరూ బుధ వారం ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్ నీ కలిసి జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చెయ్యనున్న ఇళ్ల స్థలాల వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇవ్వవలసిందిగా వినతి పత్రం ద్వారా కోరారు. వినతిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలియజేశారు.



# రోడ్లు మంజూరు చేయాలని మంత్రి ఎ్రరబెల్లికి సీపీఎం నాయకుల వినతి

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో రెండు రోడ్లు మంజూరు చేయాలని కోరుతూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును బుధవారం తెల్దారుపల్లి సిపిఎం నాయకులు హైదరాబాద్ నగరంలో ఎర్రబెల్లిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెల్దారుపల్లి సర్పంచ్ సిద్దినేని కోటయ్య మాట్లాడుతూ తెల్దారుపల్లి గ్రామంలో రైతులు వెళ్లేందుకు కొత్త చెరువు నుంచి కోదాడ క్రాస్ రోడ్ సబ్ స్టేషన్ వద్ద గల కాళికామాత ఆలయం వరకు వెళ్లే రహదారికి రెండు కోట్లు,గ్రామంలో దళిత కాలనీ పక్కన కాలవ కట్ట అనుకొని మరో రోడ్డుకు కోటి రూపాయలు మొత్తం రెండు రోడ్ల నిర్మాణానికి మూడు కోట్లు మంజూరు చేయాలని మంత్రి ఎర్రబెల్లిని కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే రోడ్లు మంజూరు చేయిస్తానని హామీనిచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తమ్మినేని వెంకట్రావు,ఎస్.కె రంజాన్ పాషా,బోడపట్ల రాజేందర్ పాల్గొన్నారు.



# కుల వివక్షను తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి...

**– ఖమ్మం రూరల్ ఎంపీడీవో అశోక్ కుమార్**

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** కుల వివక్షను తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఖమ్మం రూరల్ ఎంపీడీవో అశోక్ కుమార్ అన్నారు.మండలంలోని జలగం నగర్ వద్ద గల ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవిపిఎస్) క్యాలెండర్ ను అశోక్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలందరూ కుల,మతాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలన్నారు.కుల వివక్షను రూపుమాపేందుకు కెవిపిఎస్ చేస్తున్న కృషిని కొనియాడారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ నాయకులు పాపిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి దళిత బంధు వర్తింపజేయాలని కోరారు. దళిత కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు కుక్కల సైదులు,మండల నాయకులు అరేంపుల ఉప్పలయ్య,నూకల బాలరాజు,మిరియాల సారయ్య,నాగయ్య, గుడిపాటి ఉదయ్,జీవన్ కుమార్,గుర్రం ఉపేందర్,నాగేశ్వరరావు,లక్ష్మయ్య పాల్గొన్నారు.



# బియస్‌పి జిల్లా అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వరరావు అరెస్టును ఖండించండి

**తిరుమలాయపాలెం :** యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, బిసి రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచాలని ప్రభుత్వాని డిమాండ్ చేస్తు జరుగుతున్న అసెంబ్లీ ముట్టడి కి మద్దుతు ఇస్తున్న బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అల్లిక.వెంకటేశ్వరరావు ను ఖమ్మం పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయం అని బహుజన సమాజ్ పార్టీ పాలేరు డివిజన్ అధ్యక్షులు వెన్నె బోయిన రమేష్ అడ్వైజర్ మట్టే గురుమూర్తి కొమ్ము పూలే కొలిచలం శ్రీనివాస్ నల్లగట్టు శంకర్ బిక్కు నాయక్ రాజీవ్ నగేష్ మహిళ నాయకురాలు అనిత లు అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల్లో బహుజనులకు అనేక హామీలు ఇచ్చి అమలుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు.ఖమ్మం జిల్లాలో బహుజన ఉద్యమాన్ని,బహుజన హక్కుల కోసం పోరాడుతున్న అల్లిక. వెంకటేశ్వరరావు ను పోలీసులు అక్రమంగా నిర్బంధం చేయడం అన్యాయం అన్నారు.బహుజన ఉద్యమాన్ని కేసీఆర్ ప్రభుత్వం అణిచివేయడం,అక్రమ కేసులు పెట్టడం ప్రజలు,ప్రజాస్వామిక వాదులు,బహుజన ఉద్యమం శ్రేయభిలాషులు ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని కోరుతున్నారు.

# వలస ఆదివాసీలతో వాలీబాల్ ఆడిన సీఐ రాజగోపాల్, ఎస్ఐ జీవన్ రాజు

## – పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్ల పంపిణీ..

**కరకగూడెం, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):**

కరకగూడెం మండలం పద్మాపురం గ్రామపంచాయతీ పరిధిలోని నీలాద్రి పేట గండి గ్రామాన్ని ఏడూళ్ల బయ్యారం సిఐ రాజగోపాల్, కరకగూడెం ఎస్ఐ జీవన్‌రాజు తమ సిబ్బందితో సందర్శించారు. అక్కడి ప్రజలతో మాట్లాడి గ్రామం అంతా కలయ తిరిగారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ యువకులకు వాలీబాల్ కిట్లు అందజేసి ఆ గ్రామంలో వాలీబాల్ కోర్టు ఏర్పాటు చేసి వారితో సరదాగా వాలీబాల్ ఆడారు. ఈ సందర్భంగా ఏడుల్లబయ్యారం సిఐ రాజగోపాల్ మాట్లాడుతూ. ఆదివాసి ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించడానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. గ్రామాలలోని యువకులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గాన్ని ఎంచుకోవాలని వారికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. గ్రామంలో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరించిన అనుమానితులుగా ఎవరైనా గుర్తించిన. పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలని 100 కి ఫోన్ చేయాలని తెలిపారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురికి నీటి నిలవలు లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. దీర్ఘవ్యాధులు ఏమైనా ఉన్నా తమకు



తెలియజేస్తే మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రికి పంపిస్తామని ఆయన గ్రామస్తులకు సూచించారు. ఆదివాసి యువకులు క్రీడల్లో రాణించేందుకు వారికి ప్రత్యేకమైన శిక్షణ ఏర్పాటు చేస్తామని ఆసక్తి ఉన్నవారు తమ పేరు నమోదు చేసుకోవాలని. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బిక్షపతి, రాజు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# షర్మిల పాదయాత్రలో పాల్గొన్న వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షులు సోయం వీరభద్రం

**దమ్మపేట, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :**

ఈ రోజు 08-02-2023 జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజిక వర్గం జాపర్గడ్ మండలం తిమ్మంపేట గ్రామం లో వైయస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి శ్రీమతి వై .ఎస్ షర్మిలమ్మ గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర 230 వ రోజు షర్మిల గారికి సంఘీభావం తెలిపి కొద్దిసేపు పాదయాత్ర లో నడిచి భవిష్యత్ లో పార్టీ వ్యూహాలు,ప్రతి వ్యూహాలు మార్గనిర్దేశకత్వం, బలోపేతం షర్మిల గారు జిల్లా అధ్యక్షులు సోయం.వీరభద్రం గారికి వివరించారు.తదుపరి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఐదు నియోజిక వర్గాల (అశ్వారావుపేట,పినపాక, భద్రాచలం,కొత్తగూడెం,ఇల్లందు) లో పార్టీ స్థితిగతులు సమగ్రం గా వివరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వై.యస్.ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షులు సోయం.వీరభద్రం గారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మహిళ అధ్యక్షురాలు శ్రీమతి గడిపల్లి.కవిత గారు,అశ్వారావుపేట నియోజిక వర్గ వైయస్ఆర్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి సోయం.కృష్ణ,అశ్వారావుపేట మండల అధ్యక్షులు కొనకళ్ల.శ్రీనివాస్ రావు,దమ్మపేట మండల అధ్యక్షులు



నెట్టా.రామకృష్ణ,ములకలపల్లి మండల యువజన అధ్యక్షులు తాటి. రమణ వివిధ నియోజిక వర్గాల కో- ఆర్డినేటర్లు,మండల అధ్యక్షులు,యూత్ అధ్యక్షులు ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు,కార్యకర్తలు తధితరులు పల్గొన్నారు.

# సెర్ఫ్ ఉద్యోగులకు పేస్కేలు ప్రకటన పట్ల హర్షం

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :**

సెర్ఫ్ ఉద్యోగులకు పేస్కేలు అమలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం పట్ల ఆ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలంగాణ గ్రామీణ సంక్షేమ సంఘం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పెదపాక వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక ఐకెపి కార్యాలయంలో సెర్ఫ్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనేక ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాలలో అరకొర వేతనాలు తీసుకుంటూ స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు అహర్నిశలు కృషి చేశామన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా వారిని అనునిత్యం చైతన్యం చేయడంలో తాము కీలక భూమిక పోషించామన్నారు. తమ శ్రమను గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ పేస్కేల్ ప్రకటించడం పట్ల వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలియజేశారు. పేస్కేలు అమలు కోసం కృషి చేసిన ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ కవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో సెర్ఫ్(ఐకెపి) ఉద్యోగులు ఎపిఎం అశోక్ రాణి, మోహన్ రావు, సురేఖ, మంగమ్మ, పి నాగమణి, వెంకటరావమ్మ, వై నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య విద్యార్థి శ్రావిక్ భౌతికకాయం త్వరగా భారత్‌కు చేరే విధంగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలి

**– శ్రావిక్ తల్లిదండ్రులను పరామర్శించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం**

**మధిర టౌన్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):**

అమెరికాలో మృతి చెందిన ఆర్యవైశ్య విద్యార్థి మహంకాళి శ్రావిక్ (సాయి)మృతి మిస్టరీని ఛేదించాలి భౌతికకాయాన్ని మధిరకు రప్పించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలి అందుకు మధిర, ఖమ్మం ప్రజాప్రతినిధులు ముమ్మరంగా ప్రయత్నాలు చేయాలనిటీడీపీ రాష్ట్రనాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం డిమాండ్.అమెరికాలో ఎంఎస్ చదువుతున్న మధిర వాస్తవ్యులు మహంకాళి శ్రావీక్ (సాయి) తుపాకీ తూటా ప్రేలుడుకు గురిఅయ్యి అమెరికాలోని గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ లో నిన్న 07/02/23 మంగళవారం దుర్మరణం పాలయినారు అమెరికాలో మృతిచెందిన విద్యార్థి తల్లిదండ్రులను మహంకాళిఉమాశంకర్ మాధవిలను మధిరలోని వారి స్వగృహమునకు వెళ్లి రాష్ట్ర టీడీపీ నాయకులు పరామర్శించి ప్రగాఢ



సంతాప సానుభూతిని తెలియజేసారు.ఈ మిస్ట్రీ మరణ రహస్యాన్ని ఛేదించి బాధిత కుటుంబానికి అన్నివిధాలా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు న్యాయం జరిగే విధంగా ఆదుకోవాలని శ్రావిక్ భౌతికకాయాన్ని మధిరకు తెప్పించే ఏర్పాట్లు చేయాలని ఇందుకు ప్రజాప్రతినిధులు కలగజేసుకొని త్వరగా ఏర్పాటు చేయాలని డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఈ సందర్భంగా కోరారు.

# సినీ రంగంలో చోటు దక్కించుకున్న నారాయణపురం దళితవాసి

**– వంశీతో కలిసి తుపాకులగూడెం మూవీని తిలకించిన కలెక్టర్ గౌతమ్**

**బోనకల్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :**





రెబల్స్ ఆఫ్ తుపాకుల గూడెం సినిమా ద్వారా తెరంగేట్రం చేసిన నటుడు ఊటుకూరు వంశీ ఇతని స్వగ్రామం ఖమ్మం జిల్లా బోనకల్ మండలం నారాయణపురం. గ్రామ దళిత నివాసి తన వృత్తిరీత్యా టిసిఎస్ లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేసిన వంశీ ఊటుకూరు నటనపై తనకు కలిగిన మిక్కిలి అభిలాష తో తుపాకులగూడెం సినిమా ద్వారా తెరంగేట్రం చేశారు మణిశర్మ సంగీత సారథ్యంలో వచ్చినటువంటి ఈ సినిమా పాటలు అశేష జనాదరణను పొందిన విషయం లోక విదితమే గతవారం ఫిబ్రవరి 3న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ ఐ అశేష ప్రేక్షకుల ఆదరాభిమానాలతో దూసుకుపోతున్న తుపాకులగూడెం సినిమా సక్సెస్ ఈవెంట్ ని ఖమ్మంలోని సివి రామన్ కాలేజీ లో నిర్వహించడం జరిగింది. ఈ సినిమాని వీక్షించినటువంటి ఖమ్మం జిల్లా ఉన్నతాధికారులు కూడా వంశీకృష్ణ ప్రతిభను కొనియాడారు నక్సల్స్ బ్యాక్ గ్రౌండ్ తో అత్యంత కామెడీతో మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీత సారథ్యంలో వచ్చినటువంటి ఈ సినిమా స్టోరీ ఓరియంటెడ్ గా యువతకు ఒక మంచి సందేశాత్మక చిత్రం గా దూసుకెళ్తున్న శుభ సందర్భంలో ఈ సినిమా ను అందరూ ఆదరించాలని పలువురు గ్రామస్తులు స్నేహితులు ఆకాంక్షిస్తూ వంశీకృష్ణకు శుభాశీస్సులు అందించారు.

# చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :**



ఖమ్మం రూరల్ మండలం పెద్దతండ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను చేతన ఫౌండేషన్ సభ్యులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో అశోక్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నివేళలా అందరికీ అందుబాటులో రానున్న రోజుల్లో మంచి కార్యక్రమాలు చేపడతారని చేనేత ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలను అభినందించారు. విద్యార్థులు ఉన్నత శిఖరానికి ఎదిగి మరి కొంతమందికి సహాయం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్, శశిధర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోడ పెంటు యూఎస్ఎంసి చైర్మన్ చంద్రకళ మరియు విద్యార్థి తల్లిదండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్‌కు బియ్యం, నిత్యావసర సరుకులు వితరణ

**మధిర, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):**



మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ వృద్ధుల ఆశ్రమానికి ఉపాధ్యాయుడు చేడే శ్రీనివాస్ కుమార్తె శ్రీహిత పుట్టినరోజు సందర్భంగా బుధవారం 2700 విలువ చేసే బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి బియ్యం నిత్యావసర సరుకులు అందజేసినందుకుగాను ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అలాగే శ్రీహిత జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,షేక్ చాంద్ పాషా ఆవల రాంబాబు పాల్గొన్నారు.

# పూర్తయిన పదవతరగతి అంతర్గత రికార్డుల పరిశీలన

**మధిర, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):**



మధిర మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల అంతర్గత మార్కులకు సంబంధించిన రికార్డులనుప్రధానోపాధ్యాయుల బృందం మూడు టీంలుగా ఏర్పడి పరిశీలించిన పరిశీలన పూర్తయి నట్లు మధిర మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ టీం లీడర్స్ గా టీవిఎం పాఠశాల హెచ్.ఎం యం నారాయణ, ఇల్లూరు హెచ్ఎం జీవీఎన్ రాజు, మహాదేవపురం హెచ్ఎం బి నాగేశ్వరావులు వ్యవహరిస్తూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల అంతర్గత రికార్డులు పరిశీలిస్తూ, తగు సూచనలు తెలియజేస్తూ పరిశీలన పూర్తి చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ వెరిఫికేషన్ సకాలంలో పూర్తి చేసినందుకు టీం లీడర్లకు సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అబ్సర్వేషన్ టీం సభ్యులుగా బి సంగమేశ్వరరావు, పి అహ్మద్ ఖాన్,డి భీమ్ శంకర్, తోట నర్సింహా రావు, జె సురేష్, సంక్రాంతి శ్రీనివాసరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, అబ్దుల్ బక్షి, కృష్ణ, కె జయ రాజు, బివిబిఎన్ఎం శర్మ,ఆర్ విజయ శ్రీ లు వ్యవహారించారు.

# 76 మెగావాట్ల సోలార్ పూర్తి చేయాలి

## – సోలార్ విద్యుత్ సమీక్ష సమావేశంలో సంస్థ ఛైర్మన్ అండ్ ఎండి ఎన్. శ్రీధర్ ఆదేశం



**సింగరేణి కొత్తగూడెం, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** హైదరాబాద్ సింగరేణి భవన్లో బుధవారం నిర్వహించిన సోలార్ విద్యుత్తు సమీక్ష సమావేశంలో ఆయన కొత్త ప్లాంట్ల నిర్మాణాలపై లోతుగా చర్చించారు. సింగరేణి సంస్థ చేపట్టిన మొత్తం 300 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లలో ఇప్పటికే 224 మెగావాట్ల సామర్థ్యం గల 9 ప్లాంట్లను విజయవంతంగా పూర్తి చేసామని, మిగిలిన 76 మెగావాట్ల సామర్థ్యానికి సంబంధించి నిర్మించే ఐదు ప్లాంట్లను మే నెల కల్లా పూర్తి చేయాలని, జూన్ నెలలో తెలంగాణ ట్రాన్స్కోకు అనుసంధానం చేయాలని స్పష్టం చేశారు. డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి సత్యనారాయణరావు ముందుగా నిర్మాణంలో ఉన్న ప్లాంట్ల గురించి వివరించారు. అనంతరం ఛైర్మన్ మరియు ఎండి ఎన్. శ్రీధర్ నిర్మాణ ఏజెన్సీల ప్రతినిధులతో నేరుగా చర్చించారు. కాలపరిమితులు నిర్ణయించుకొని, రోజుకు రెండు షిఫ్టులలో పనులు చేపడుతూ మే నెల కల్లా పూర్తి చేయాలన్నారు. పూర్తయిన పనులకు వెంట వెంటనే బిల్లులు చెల్లించడం జరుగుతుందని, ఇంకా అవసరమైన అన్నిరకాల సహాయ సహకారాలు కంపెనీ తరపున అందిస్తామని హామీ ఇచ్చారు.దీనిపై నిర్మాణ ఏజెన్సీలు అయిన జెన్సోల్, ఎనిచ్ కంపెనీల ప్రతినిధులు మాట్లాడుతూ నిర్ణీత గడువుకు ముందే నిర్మాణాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తాము సాయిల్ టెస్టింగ్, సర్వే పనులు పూర్తి చేసామని, నిర్మాణ ప్రాంతాల్లోని భూమిని చదును చేసి ఉంచామని, సోలార్ ప్యానల్స్, ఇతర సామాగ్రిని సమకూర్చుకుంటున్నామని ఏజెన్సీల ప్రతినిధులు వివరించారు. జూన్ నెల కల్లా నిర్మాణం పూర్తి చేయాల్సిన ప్లాంట్లలో కొత్తగూడెం ఏరియాలో 22.5 మెగావాట్ల ప్లాంట్, అదే ఏరియాలో మరో 10.5 మెగావాట్ల ప్లాంట్, చెన్నూరు వద్ద 11 మెగావాట్ల ప్లాంట్, రామగుండం–3 ఏరియాలోని ఓపెన్ కాస్ట్–1 ఓవర్ బర్డెన్ డంపుపై 22 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లు ఉన్నాయి. వీటితో పాటు సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నీటి జలాశయంపై ఇప్పటికే ప్రారంభించిన 5 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్తో పాటు అదే రిజర్వాయర్ పై నిర్మించే మరో 10 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేయనున్నారు. సమీక్ష సమావేశంలో డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి. సత్యనారాయణరావుతో పాటు జీఎం (కోఆర్డినేషన్) . సురేష్, జీఎం (పర్చేజ్) మల్లెల సుబ్బారావు, జీఎం (సోలార్) , చీఫ్ ఆఫ్ పవర్ విశ్వనాథరాజు, ఏజీఎం (ఫైనాన్స్) రాజేశ్వరరావు, ఏజీఎం (పర్చేజ్) నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# సమాచార హక్కు సామాన్యుడి అస్త్రం

## – రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ డాక్టర్ గుగులోతు శంకర్ నాయక్



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 8 (మనం ప్రతినిధి) :** సమాచార హక్కుచట్టం ద్వారా ప్రజలు కోరిన సమాచారాన్ని సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజులలో అందించాల్సిన బాధ్యత ఆయా శాఖల అధికారులపై ఉందని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ డాక్టర్ గుగులోతు శంకర్ నాయక్ తెలిపారు. బుధవారం ఆర్డిఓ కార్యాలయపు సమావేశపు హాలులో సమాచారహక్కు చట్టంపై వచ్చిన 25 ఫిర్యాదులపై పౌర సమాచార అధికారులతో విచారణ నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులతో సమాచారహక్కు చట్టం విధులు, పరిధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికార యంత్రాంగంలో జవాబుదారితనంతో ప్రజలు కోరిన సమాచారాన్ని సకాలంలో ఇవ్వాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. సకాలంలో సమాచారం ఇవ్వని కారణంగా ప్రజలు నేరుగా కమిషన్ ను సంప్రదిస్తున్నారని చెప్పారు. ప్రజలు, ఆయా శాఖల పౌర సమాచార అధికారులతో కేసులను విచారణ ప్రక్రియ నిర్వహించి కోరిన సమాచారాన్ని అందచేసినట్లు చెప్పారు. సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజుల కాల వ్యవధిలో సమాచారం రాకపోత దరఖాస్తు దారులు మొదటి అప్పిలేట్ ఆధారిటికి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని చెప్పారు. ఈ అంశంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మొదటి అప్పిలేట్ అథారిటీ విచారణ చేపట్టి సమాచారం ఇప్పించడంతో పాటు సమస్య పరిష్కరానికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అప్పిలేట్ అథారిటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టని పక్షంలో సెక్షన్ 19 (3) ప్రకారం సమాచార హక్కు చట్టం కమిషన్ కు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. జాప్యాన్ని తొలగించేందుకు ప్రజల్లో చైతన్యం నింపేందుకు, 30 రోజుల కాల వ్యవధిలో సమాచారం ఇప్పించు విధంగా కమిషన్ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజా ప్రయోజనాలు, శ్రేయస్సుకోసం కోరిన సమాచారాన్ని దరఖాస్తుదారులకు సకాలంలో సమాచారాన్ని అందించాలని పౌర సమాచార అధికారులను ఆదేశించారు. పౌర సమాచార అధికారులు సెక్షన్ 4(1) బి ప్రకారం 17 అంశాలతో కూడిన సమాచారాన్ని కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని చెప్పారు. సెక్షన్ 4(1) బి నిర్వహణ వల్ల కార్యాలయ విధులు నిర్వహణ, కార్యాలయ సమగ్ర సమాచారం ప్రజలకు అందుబాటులో ఉంటుందని చెప్పారు. సెక్షన్ 5 (1) 5(2) ప్రకారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం2005 ప్రకారం పౌర సమాచార అధికారి, మొదటి అప్పిలేట్ అథారిటీ, వారి పేర్లు, ఫోన్ నెంబర్లు వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. సెక్షన్ 4 (1) బి తప్పనిసరిగా అలాగే ప్రతి పౌర సమాచార అధికారి సమాచార హక్కు చట్టం 2005 సమాచార రిజిస్టర్ 16 కాలాల కూడిన అలాగే 8 కాలాలతో కూడిన రిజిస్టర్ పకడ్బందీగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. పౌరులకు సమాచారం అందచేయడంలో రాష్ట్ర కమిషన్ సత్వర పరిష్కారానికి చర్యలు చేపడుతూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచినట్లు చెప్పారు. కమిషన్ కు వచ్చిన దరఖాస్తులను మూడు నెలలు నుంచి ఆరు నెలల లోపు కేసు విచారణ చేపట్టి సమాచారం ఇప్పియడంలో విజయవంతంగా ముందుకు వెళ్తునట్లు చెప్పారు. రాష్ట్ర సమాచార కమిషన్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే విధంగా సేవలందిస్తున్నట్లు ఆయన చెప్పారు. అలాగే పౌర సమాచారాన్ని ఫోన్ ద్వారా తెలుసుకోవడానికి వీలుగా బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. రాష్ట్రస్థాయిలో కమిషన్ వేలాది కేసులు పరిష్కరించినట్లు చెప్పారు. సమాచార హక్కుచట్టంపై ప్రజలకు, పాఠశాల స్థాయిలో విద్యార్థులకు చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెవిన్యూ, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, అటవీ, విద్యాశాఖలకు సంబంధించి ఎక్కువ వస్తున్నాయని ఆయన వివరించారు. చైతన్యవంతులు మాత్రమే చట్టాన్ని వినియోగించు కుంటున్నారని, తెలియనివాళ్లు చాలా మంది ఉన్నారని అటువంటి వారందరూ కమిషన్ విధులు తెలియచేసేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లాలో సమాచారహక్కు చట్టం పరిధి, విధులపై జిల్లా అధికారులకు, పౌర సమాచార అధికారులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దరఖాస్తుదారులు అడిగిన సమాచారాన్ని సకాలంలో ఇవ్వక పోవడం వల్ల, సమస్య జటిలం అవుతుందని చెప్పారు. ప్రజలును ఇబ్బంది పెట్టకుండా కోరిన సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఏదైనా సమాచారం కొరకు ప్రజలు నేరుగా తన ఫోన్ నెంబర్ 9908817986 కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం చే ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని లబ్ధి పొందుతున్న సంస్థలు స్వచ్ఛందంగా పౌరులు అడిగిన సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత ఉందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బొగ్గు బ్లాకులను ఎవరికీ కేటాయించలేదంటా!

## – రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించడం తప్పనిసరి కాదంటా!

## – బీఆర్ఎస్ లోక్ సభా నాయకులు నామ నాగేశ్వరరావు లిఖిత పూర్వక ప్రశ్నకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి సమాధానం

**ఖమ్మం, ఫిబ్రవరి 8 (మనం బ్యూరో) :** ఒక వైపు సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరిస్తూనే మరో వైపు అబ్బే అటువంటిదేమి లేదని తాను అడిగిన లిఖిత పూర్వక ప్రశ్నకు కేంద్రం సమాధానం ఇచ్చిందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తెలిపారు. దేశ వ్యాప్తంగా బొగ్గు బ్లాకులను ప్రైవేట్ కంపెనీలు కేటాయించడం వాస్తవం కాదా ? ఇప్పటి వరకు సింగరేణి కంపెనీకి చెందిన ఎన్ని బొగ్గు బ్లాకులను ప్రైవేట్ కంపెనీలకు కేటాయించారు ? సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రైవేట్ కంపెనీలకు కేటాయించే ముందు తెలంగాణ ప్రభుత్వాన్ని సంప్రదించారా? అని నామ కేంద్రాన్ని లోక్ సభలో లిఖిత పూర్వకంగా ప్రశ్నించారు. దీనిపై కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖా మంత్రి ప్రహ్లాద్ జోషి సమాధానం ఇస్తూ సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రైవేట్ కంపెనీలకు కేటాయించలేదని తెలిపారు. బొగ్గు గనుల చట్టం ( ప్రత్యేక నిబంధనలు ) – 2015లో నిబంధనల ప్రకారం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా బొగ్గు గనులు కేటాయింపుదారుని ఎంపిక చేసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని పేర్కొన్నారు. ఆ హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు లేదన్నారు. మైన్స్, మినరల్ చట్టంలోని నిబంధనల ప్రకారం బొగ్గు బ్లాకుల కేటాయింపునకు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించడం తప్పనిసరి కాదని చెప్పడం గమనార్హం. ఒక వైపు తెలంగాణ రాష్ట్రంతో ముందస్తుగా ఎటువంటి సంప్రదింపులు జరపకుండానే సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు చర్యలు తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పుడిలా మాట్లాడడం. ఆశ్చర్యంగా ఉందని నామ పేర్కొన్నారు. రామగుండం సభలో ప్రధాని సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరించడం లేదని చెప్పి, ఆ తర్వాత సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రైవేటీకరణకు పూనుకోవడంతో యావత్ తెలంగాణ సమాజమంతా నిరసనతో ఎదురు తిరిగిన సంగతి తెలిసిందేనని నామ గుర్తు చేశారు. సింగరేణిపై తెలంగాణ ప్రభుత్వానికి సంపూర్ణ హక్కులు ఉన్నాయని నామ స్పష్టం చేశారు. లక్షలాది మంది సింగరేణిపై ఆధారపడి జీవిస్తున్నారని, అటువంటి సంస్థను దొడ్డి దారిన ప్రైవేటీకరిస్తే మొత్తం తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని నామ స్పష్టం చేశారు. సింగరేణి జోలికి వస్తే సహించేది లేదని నామ పేర్కొన్నారు. ఈ విషయంలో ఎటువంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని నామ తెలిపారు.కాగా కేంద్రం విడుదల చేసిన బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ లిస్టులో తెలంగాణాకు చెందిన సింగరేణి బొగ్గు బ్లాకుల పేర్లు లేకపోవడం గమనార్హం.

# వేసవిలో కూరగాయల సాగు అనుకూలం

## – జిల్లా ఉద్యానాధికారి జినుగు మరియన్న



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 8 (మనం ప్రతినిధి) :** వేసవిలో కూరగాయల సాగు అనుకూలమని రైతులు కూరగాయల సాగు చేపట్టాలని జిల్లా ఉద్యానవన అధికారి జినుగు మరియన్న తెలిపారు. బుధవారం జూలూరు పాడు మండలంలోని కూరగాయలు సాగు చేపట్టిన రాధమ్మ పొలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యానవనాధికారి మాట్లాడుతూ వేసవిలో కూరగాయల సాగు వల్ల ఎకరానికి యాభై వేలు వరకు ఆదాయం వస్తుందని ఆయన తెలిపారు. రైతులు ప్రస్తుతం కీర, దోస, బుడం, వంగ, ఆకుకూరలు, పుదీనా, కొత్తిమీర, చిక్కుడు, గోరుచిక్కుడు, మునగ, తదితర కూరగాయల సాగు చేయుటకు వాతావరణం అనుకూలంగా వున్నదని చెప్పారు. రైతులు పైన పేర్కొనబడిన కూరగాయలు సాగు చేయాలని కోరారు. రైతులు ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలు సాగుకు ప్రభుత్వం ఎకరానికి రూ.4200 రాయితీ ఇస్తున్నదని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# అంగన్వాడి వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** అంగన్వాడి వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణంలో అంగన్వాడీ వర్కర్ల యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఐసిడిఎస్ ను ప్రైవేటు పరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. ఐసిడిఎస్ కు కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించడమే కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, చట్ట ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, ఐసిడిఎస్ కు బడ్జెట్లో కేంద్రం నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని, మార్చి ఒకటి రెండు తేదీలలో జిల్లా, మండల కేంద్రాలలో జరిగే నిరసన కార్యక్రమాలలో అంగన్వాడి వర్కులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి కోటేశ్వరి, నాయకులు కుమారి, నాగమణి, ఉమాదేవి, వెంకట్ రావమ్మ, అన్నపూర్ణ, రమాదేవి, రాజ్యం, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మా కష్టార్జితమే నీకు ఎమ్మెల్యే పదవి

## – మార్క్ ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్



**వైరా టౌన్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** వైరా నియోజకవర్గంలో మాపై ప్రజలకున్న విశ్వాసం, నమ్మకమే ఎమ్మెల్యే గెలుపుకు కారణమని, తక్షణమే ఆ పదవికి రాజీనామా చేసి దమ్ముంటే గెలవాలని మార్క్ ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ సవాల్ విసిరారు. బుధవారం వైరాలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమకు పదవులు అయోచితంగా, ఊరికే రాలేదని, తమ శ్రమను గుర్తించి మా కష్టార్జితంతోనే వచ్చాయని గుర్తుచేశారు. ఆనాడు రాములు నాయక్ అంటే నియోజకవర్గ ప్రజలకు తెలియదని, తమ పట్ల విశ్వాసం, జనామోదం ఉండటం వల్లే పొంగులేటి శ్రీనివాస రెడ్డి కృషితో రాములు నాయక్ గెలుపొందారన్నారు. అంత దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి గెలవా లన్నారు. అమెరికాలో ఉండి జోడు పదవులు తెచ్చుకున్న తాత మధు తన పదవులను కాపాడుకోవడం కోసం మాట్లాడుతున్నారని, ఈసారి ఎన్నికల్లో శ్రీనివాస రెడ్డి మీద పోటీచేసి డిపాజిట్ తెచ్చుకుంటే రాజకీయాల నుండి తాము శాశ్వతంగా తప్పుకుంటామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఛరిస్మ, జనహృదయనేత అని, జిల్లాలో ఎన్నో కుటుంబాలను ఆపదలో ఆదుకున్నారన్నారు. వైరా నియోజకవర్గంలో విజయబాయిని అభ్యర్థిగా ప్రకటించగానే బీఆర్ఎస్ నాయకుల్లో వణుకు ప్రారంభం అయిందన్నారు. ఎమ్మెల్యే ఆస్తులు శ్రీనివాస రెడ్డి రాయించుకున్నారని ఆరోపణలు చేస్తున్నారని, ఎమ్మెల్యేకు చదువు రాదా.. అని ఎదురు ప్రశ్నించారు. తాము విలువలతో కూడిన, స్నేహపూర్వక రాజకీయాలే చేశామన్నారు. మీలా నాలుగేళ్లు వాడుకొని ఇలా ఆరోపణలు చేయటం బాధాకరమన్నారు. ఈ మాటలన్నీ నాలుగుగోడల మధ్య పోలీస్ బందోబస్తు నడుమ అన్నారు కాబట్టి బ్రతికిపోయారని, అదే గ్రామాల్లో, జనాల్లో అంటే ఆ పరిణామం వేరే తీరుగా ఉండేదన్నారు. ఈ నెల 15వ తేదీన వైరాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి వైరా నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ సూతకాని జైపాల్, బీఆర్ఎస్ నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమంగా పిడిఎస్ రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు




**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** పాల్వంచ పట్టణ పరిధిలోని మంగళవారం అర్ధరాత్రి 11:30 సమయంలో శేఖరం బంజర లో పిడిఎస్ రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు పాల్వంచ రెవెన్యూ ఆర్.ఐ బిక్షమయ్య ధైర్యంగా ఒక్కరే సంఘటన స్థలానికి చేరుకుని అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న బొలెరో వాహనంని.పట్టుకున్నారు.అందులో సుమారుగా 20 క్వింటాల రేషన్ బియ్యం ఉంటాయని తెలిపారు.రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి హడావిడి చేయడంతో వెంటనే పోలీసులకు ఆర్.ఐ బిక్షమయ్య ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పట్టుకున్న బొలెరో వాహనం అక్రమ రవాణా చేస్తున్న సదరు వ్యక్తులను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ కు సమాచారం అందించడంతో వారు పాల్వంచ చేరుకుని సంబంధిత బాధ్యులపై సెక్షన్ 6ఏ కింద కేసు నమోదు చేశామని తెలిపారు. సంఘటన స్థలానికి వెళ్లి అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న ఆర్ఐ బిక్షమయ్యను.ఎమ్మార్వో రంగా ప్రసాద్, సివిల్ సప్లై జిల్లా డిప్యూటీ తాసిల్దార్ కృష్ణయ్య వారిని అభినందించారు. ఆర్ ఐ బిక్షమయ్య మాట్లాడుతూ పాల్వంచ పట్టణ పరిధిలో ఇసుక,మట్టి రేషన్, బియ్యం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేస్తున్న అక్రమార్కుల పై స్థానిక ఎమ్మార్వో ఆదేశాల మేరకు చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# వరి, మిర్చి పంటల పరిశీలన





**తల్లాడ, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం వెంగన్నపేట, మిట్టపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ మరియు కృషి విజ్ఞాన కేంద్రం, వైరా ఆధ్వర్యంలో వరి, మిరప పంటలను పరిశీలించారు దీనిలో భాగంగా ప్రస్తుత పరిస్థితుల్లో దుబ్బుదశలో ఉన్న వారిలో కాండం తొలిచే పురుగు, కాండం కుళ్ళు తెగులు మరియు అగ్గి తెగులు గమనించామని కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ హేమంత్ కుమార్ చెప్పడం జరిగింది. కాండంతో పురుగు నివారణకు పంట నాటిన 15 నుండి 40 రోజుల దశలో ఉన్న పైర్లలో కార్బోఫ్యూరాన్ 3జి 10 కేజీలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి 8 కేజీలు లేదా క్లోరాంత్రనిలిప్రోల్ 0.4 జి 4కిలోలు ఎకరానికి 25 కిలోల పొడి ఇసుకలో కలిపి బురదపదులులో వేసుకోవాలి పిచికారీ కొరకు అయితే కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లేదా క్లోరాంత్రనిలిప్రోల్ 0.3 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని అలాగే కాండం కుళ్ళు తెగులు గమనించినట్లయితే హెక్సా కొనజోల్ 2ఝుజూ లేదా వాలిడామైసిన్ 2 ఎంఎల్ లేదా ప్రోపికోనజోల్ 1 ఎంఎల్ లేదా టేబుకొనజోల్ 1 ఎంఎల్ లేదా కార్బన్డిజం 1గ్రా లీటర్ నీటికీ కలిపి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని అదేవిధంగా అగ్గి తెగులు గమనించినట్లయితే నివారణకు గాను ట్రై సైక్లోజోల్ + మాంకోజెబ్ 2.5 గ్రా లేదా ఐసోప్రోతయోలిన్ 1.5 ఎంఎల్ లేదా కాసుగామైసిన్ 2.5 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి తెగులు ఉధృతిని బట్టి 10 నుండి 15 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలని సూచించారు అదేవిధంగా ప్రస్తుతం రెండవ కోత దశలో ఉన్న మిరప పంటలో నల్ల తామర పురుగులు క్రింది ముడత మరియు కాయకుళ్ళు తెగులు జరిగిందని నల్ల తామర పురుగు నివారణకు ఫిప్రోనిల్ 80ఠీజ 40గ్రా లేదా సయాంత్రనిలిప్రోల్ 240 ఎంఎల్ లేదా స్పినటోరం 200 ఎంఎల్ అసిటామిప్రిడ్ 40 గ్రా పిచికారి చేసుకోవాలని , కింది ముడత నివారణకు ప్రొఫెనొఫాస్ 2.5ఝుజూ లేదా మిత్ బెమిక్టిన్ 0.65 ఎంఎల్ లీటర్నీటికి కలిపి పిచికారి చేయాలని అదేవిధంగా కాయకుళ్ళు నివారణకు కాప్టాన్ 1.5గ్రా లేదా ప్రోపికొనజోల్ 1 ఎంఎల్ లేదా పైరాక్లో స్ట్రోబిన్+మెటిరామ్ 3గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో కె వి కే వైరా శాస్త్రవేత్తలు డాక్టర్ చైతన్య, డాక్టర్ పి ఎస్ ఎం ఫనిశ్రీ , తల్లాడ మండలం వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ , ఏఈవోలు త్రివేణి,హసీనా బేగం ,నరేష్ మరియు రైతులు వెంకట రామారావు, రామకృష్ణ ప్రమిద ,తులసి ,వీర కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## – సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** అంగన్వాడి వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణంలో అంగన్వాడీ వర్కర్ల యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఐసిడిఎస్ ను ప్రైవేటు పరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. ఐసిడిఎస్ కు కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించడమే కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, చట్ట ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, ఐసిడిఎస్ కు బడ్జెట్లో కేంద్రం నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని, మార్చి ఒకటి రెండు తేదీలలో జిల్లా, మండల కేంద్రాలలో జరిగే నిరసన కార్యక్రమాలలో అంగన్వాడి వర్కులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి కోటేశ్వరి, నాయకులు కుమారి, నాగమణి, ఉమాదేవి, వెంకట్ రావమ్మ, అన్నపూర్ణ, రమాదేవి, రాజ్యం, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మంచికంటి ఆశయాలను కొనసాగిద్దాం



**తల్లాడ, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీస్ లొ పార్టీ మండల కార్యదర్శి అయినాల రావ ులింగేశ్వర రావు అధ్యక్షతన మంచికంటి గారి 27వ వర్ధంతి సభ జరిగింది ఈ సభలో జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, జిల్లా సీనియర్ నాయకులు తాతా భాస్కర్ రావు మంచి కంటి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి నడిపించారని పార్టీ నిర్మాణంలో ఆయన కృషి మరువలేనిదని ఆయన ఆశయం సాధన కోసం మనమందరం కలిసి పని చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి మండల పార్టీ మండల కమిటీ సభ్యులు సేలం పకీరమ్మ షేక్ నన్నేసాహెబ్ షేక్ మస్తాన్ సత్తెనపల్లి నరేష్ పులి కృష్ణయ్య సీనియర్ నాయకులు సాయన్న ప్రకాష్ రావు అనుమల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# మంగాపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ



**తల్లాడ, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** మండల పరిధిలో మంగాపురం గ్రామంలో బుధవారం సర్పంచ్ వరపర్ల ఉమా అధ్యక్షతన కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావును ఆహ్వానించగా ఆయన హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఉత్తమమైన ప్రోగ్రాం ఈ కంటి వెలుగు ప్రాజెక్టుని కార్యక్రమాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వరపర్ల ఉమా, ఎంపీడీవో రవీంద్రారెడ్డి,ఉప సర్పంచ్,ప్రభుత్వ వైద్యాధికారి రత్న మనోహర్,వీడీసీ చైర్మన్ వి.ఉదయ్,హెల్త్ సూపర్వైజర్ కొత్త పెద్ద పుల్లయ్య, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సుచరితకు వైయస్సార్ టిపి ఆర్థిక సహాయం



**వైరా టౌన్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్ ) :** జిల్లా పరిధిలోని పాండురంగాపురానికి చెందన నిరుపేద వైయస్సార్ అభిమాని సరికొండ రామరాజు కూతురు సరికొండ సుచరిత గత సోమవారం సాయంత్రం గాయపడి మూడు రోజుల నుండి యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న స్థానిక మండల వైఎస్ఆర్ టిపి అధ్యక్షుడు పీవీఎం ప్రసాద్ చికిత్స పొందుతున్న సరికొండ సుచరితకు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు .అనంతరం ఆమె ఆరోగ్యం మంచిగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసాద్ ను పలువురు అభినందించారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద కంటి స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహణ

**– 100 పని దినాల్లో, దాదాపు 5 నెలల పాటు కంటి వెలుగు**

**– లక్షలాది మందికి కంటి సంబంధ వ్యాధులకు చికిత్స**

**– రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం, ఫిబ్రవరి 8 (మనం బ్యూరో) :** ప్రపంచంలోనే అతిపెద్ద కంటి స్క్రీనింగ్ శిబిరాలు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నిర్వహిస్తున్నదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం మంత్రి 18వ డివిజన్ శ్రీరాంనగర్ లోని చక్రి పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా జరుగుతున్నట్లు తెలిపారు. నగరంలో ఒకేసారి 7 కేంద్రాల్లో శిబిరాలను చేపట్టి, ఒక్కో కేంద్రంలో 14 రోజులపాటు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బస్తీ దవాఖానాలు, ఇతర ప్రాంతాల్లో కంటి వెలుగు శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. శిబిరాలకు పెద్ద ఎత్తున ప్రజలు వస్తున్నారని ఆయన తెలిపారు. 100 పనిదినాల్లో, దాదాపు 5 నెలల పాటు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. లక్షలాది మందికి కంటి సంబంధ వ్యాధులకు చికిత్స, అవసరమైన వారికి కళ్ళద్దాలు ఉచితంగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇతర రాష్ట్రాలు మన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొని, వారి రాష్ట్రాల్లో అమలుకు



చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, స్థానిక కార్పొరేటర్ మందడపు లక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోండి

**– కళాబృందం చే అవగాహన కార్యక్రమం**

**పినపాక, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** దూరాలను దగ్గర చేస్తూప్రజల అవసరాలకు ఆసరాగా 90 సంవత్సరాల నుంచి ప్రజల మనసులు గెలుచుకొన్న టీఎస్ ఆర్టీసీని ఆధరిస్తున్న ప్రతీ ఒక్కరికి దన్యవాదాలు తెలుపుతూ




గ్రామ గ్రామాన కరీంనగర్ కు చెందిన ప్రజా రవాణా చైతన్య కళా బృందంచే మండల పరిధిలోని ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ మేరకు బుధవారం మణుగూరు డిపో ఆద్వర్యంలో డిపో మేనేజర్ టి. స్వామి ఆదేశాల మేరకు ప్రజా రవాణా చైతన్య రథం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళా బృందం సభ్యులు గత90 ఏండ్లుగా ఆర్టీసీ ద్వారా ప్రజలకు రవాణా అందజెస్తున్న సేవల పై అవగాహన కల్పించారు. ప్రయాణీకులకు ఆర్టీసీ సంస్థ అంద జెస్తున్న రాయితీలను తెలియజేశారు. సీజన్ టికెట్ కొనూగోలుతో 20 రోజుల చార్జీ చెల్లింపు తో 30 రోజులు ప్రయణించవచ్చన్నారు. పెళ్ళిళ్ళకు, శుభ కార్యం లకు బస్ ను బుక్ చేసుకొంటే ఆకర్షణీయమైన డిస్కౌంట్ లభిస్తుందని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి ప్రయాణంలో సైతం దర్శనం టికెట్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఆర్టీసీ కార్గో సేవలు వివరించారు. విద్యార్థులకు, జర్నలిస్టులకు అందించే రాయితీలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది జేబీఎస్ మూర్తి, పీవీ రెడ్డి, లోర్దయ, కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి

**– టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు**

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** క్రీడలు యువత, విద్యార్థులలో దాగివున్న ప్రతిభా సామర్థ్యాలను వెలికితీయడంతోపాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని, శారీరక, మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయని టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని బోదులబండ గ్రామంలో శివరాత్రి పండుగ సందర్భంగా రాయల యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంటును ఆయన ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడుతూ వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలలో గెలుపు ఓటములు సహజమని గెలిచినవారు పొంగిపోకుండా ఓడినవారు కృంగిపోకుండా ఛాలెంజ్గా తీసుకొని భవిష్యత్తులో మరింత రాణించేందుకు పట్టుదలగా పని చేయాలన్నారు. క్రీడలు యువతలో స్నేహపూర్వక సంబంధాలను, పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. అనంతరం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో పల్లె పల్లెకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రీపోతుల అంజని, ఎంపీటీసీ





కట్టెకోల సుధాకర్, తోళ్ళబుచ్చాలు, కుక్కల హనుమంతరావు, జిల్లపల్లి నాగేశ్వరరావు, జంగా లక్ష్మీనారాయణ, గోపి, ఉపేందర్, కట్టెకోల నాగార్జున, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కుక్కల ఆదాం, సైదులు, పొట్టపింజర రవి, మేళ్లచెరువు నాగేశ్వరరావు, కాజామియా, ఎడవల్లి నాగరాజు, వీరబాబు, యాతాకుల శ్రీనాథ్, నరేష్, సంతోష్, హరి, బాలాజీ పాల్గొన్నారు.

# తిరుమలాపురం తండా గ్రామాన్ని సందర్శించిన ఆర్డీవో

**– గిరిజన రైతుల దారి సమస్యపై ఆర్డిఓ చర్చలు**

**– సమస్య పరిష్కారానికి హామీ**

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** మండలంలోని తిరువ లాపురం గ్రామ గిరిజన రైతులు ఎదుర్కొంటున్న వ్యవసాయ భూముల దారి సమస్యపై ఆర్డిఓ రవీంద్రనాథ్ హామీ



ఇచ్చినట్లు గిరిజన రైతులు తెలిపారు. రైతులు తమ ఎదుర్కొంటున్న దారి సమస్యపై నేడు తహసిల్దార్ కార్యాలయం దిగ్బంధన కార్యక్రమాన్ని తలపెట్టిన నేపథ్యంలో బుధవారం ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్ తిరుమలాపురం తండా విచ్చేసి గిరిజన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన రైతులు మాట్లాడుతూ తాము గత అనేక ఏళ్లుగా తమ భూములలో వ్యవసాయం సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు. గత రెండేళ్లుగా కొంతమంది తమ భూములకు చెందిన దారిని ఆక్రమించుకోవడంతో పంటలు పండించేందుకు దారి లేక పంట భూములు బీడు భూములుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా కుటుంబ పోషణ భారమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఆర్డిఓ హామీ మేరకు నేడు తలపెట్టిన తహసిల్దార్ కార్యాలయం దిగ్బంధనాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకుంటున్నట్లు వారు తెలిపారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో రవీంద్రనాథ్ కు గిరిజన రైతులు అందజేశారు.



# బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా కోటి హనుమంతరావు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** నేలకొండపల్లి మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కోటి హనుమంతరావు గారిని జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమించిన జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు జిల్లా కార్యవర్గం లో స్థానం కల్పించిన జిల్లా అధ్యక్షులకు జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ కి మండల అధ్యక్షుడు మన్నె కృష్ణారావు. సీనియర్ నాయకుడు సూరేపల్లి జ్ఞాన రత్నం. కాలింగ్ వెంకటేశ్వర్లు. గౌడవర్తి సత్యనారాయణకు ధన్యవాదాలు తెలిపారు కోటి హనుమంతరావు గతంలో రెండుసార్లు మండల అధ్యక్షునిగా బిఎస్ఎన్ఎల్ నెంబర్ గా భారతీయ జనతా పార్టీలో అనేక సంవత్సరాలుగా కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తగా గుర్తింపు ఉంది పార్టీని మండలంలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.

# విలువలతో కూడిన రాజకీయాలు చేయాలి

**– బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు**

**– అమ్ముడుపోయిన కౌన్సిలర్లు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్**

**ఇల్లందు, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** ఇల్లందు బి ఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మనోహర్ తివారి బి ఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర రావు, ఆధ్వర్యంలో బుధవారం12 ,18 ,21 కౌన్సిలర్ల ఇంటి ముందు ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు, ఇల్లందు బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా డబ్బులకు అమ్ముడుపోయి ఇల్లందు మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం తీర్మానం పెట్టిన మున్సిపల్ కౌన్సిలర్ల ఇంటి ముందు బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించ టానికి. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పట్టణ కార్యదర్శులు మాట్లాడుతూ ఎవరు ఎన్ని పన్నగాలు చేసిన



టిఆర్ఎస్ పార్టీ నీ ఏమి చేయలేరని ఎద్దేవా చేశారు. కన్న తల్లి లాంటి పార్టీని ద్రోహం చేసిన కొంతమంది కౌన్సిలర్లు పట్టణ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయాలలో విలువలు ఉండాలని విలువ లేని రాజకీయాలు చేసేవారు కౌన్సిలర్ గా అనహర్హులని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సయ్యద్ ఆజం , వారా రవి , అంకెపాక నవీన్ కుమార్ , టిఆర్ఎస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి , కొక్కు సరిత , మంజుల , నారాయణమ్మ గోపి భాగ్య , భవాని , టిఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ నాయకులు పాష , అబ్దుల్ నబి , అధికార ప్రతినిధి కృష్ణారావు , సన రాజేష్, యువజన అధ్యక్షుడు మెరుగు కార్తీక్ . తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మున్సిపాలిటీ చైర్మన్ వర్సెస్ అసమ్మతి మహిళా కౌన్సిలర్లు

## – అజ్ఞాతంలో అసమ్మతి మహిళా కౌన్సిలర్లు

**ఇల్లందు, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** ఇల్లందు బిఆర్ఎస్ పార్టీలో మున్సిపల్ చైర్మన్ వర్సెస్ మహిళా కౌన్సిలర్లు ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తున్న మహిళా కౌన్సిలర్లు బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం. మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం కలెక్టర్కు అందించిన రోజు నుండి నేటి వరకు వారు ఎక్కడున్నారో ఎవరికి తెలవదు అజ్ఞాతంలో ఉన్న కౌన్సిలర్లు తమ ఆవేదనను పత్రిక ప్రకటన ద్వారా తెలియపరచుకున్నారు. గత సంవత్సర కాలంగా అవమానాలునును సహిస్తు , దురహంకారాన్ని భరిస్తూ, మహిళలను ద్వౌదార్థాలతో లైంగిక వేదింపులకు గురిచేస్తూ చులకనగా చూస్తున్న మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు మీద అనేకసార్లు ఎమ్మెల్యే కి, పార్తీనాయకుల కు, ఫిర్యాదు చేసినప్పటికీ దద్దమ్మ చైర్మన్ మారలేదు, సరికదా ఎవ్వరిమాటలు లెక్కచేయకుండా దురుగా ప్రవర్తంచటమే కాకుండా ఎం.ఎల్.ఎ , పార్టీ నాయకుల మాటలు కూడా లెక్కచేయలేదు. చేసేది లేక మహిళా కౌన్సిలర్స్ మానవ హక్కుల సంఘాన్ని, జిల్లా కలెక్టర్ నీ, ఎస్ టి కమీషన్ ను ఆశ్రయించి ఒక దుర్మార్గుడైన రాక్షసుని భారినుండి, అభివృద్ధి అనే ముసుగు తొడుక్కున్న మహిళను చులకనగా చూసే సాడిస్ట్ , మధ దురహంకారి నుండి మహిళ కౌన్సిలర్స్ ను కాపాడమని వేడుకున్నాము. ఐనా వేదింపులు అవామానాలు ఏక్కువయ్యాయి. చేసేది లేక మూడు సంవత్సరాల కాలపరిమితి పూర్తి కాగానే చైర్మన్ పై అవిశ్వాసానికి కౌన్సిల్ సమావేశం పెట్టమని కలెక్టర్ ని కోరినాము. అది తట్టుకొలేని దురహంకారి మేము డబ్బులకు అమ్ముడుపోయాయని దుష్ప్రచారం చేస్తూ తన తప్పులను కప్పి పుచ్చుకునే డ్రామాకు తెరలేపాడు. కానీ మాకు కెసిఆర్ దైవసమానులు, ఎం.ఎల్.ఎ హరిప్రియ నాయక్ అంటే గౌరవం. ప్రాణం పోయినా ఈ పార్టీని వదిలేది లేదు. మా శవయాత్ర అద్దె మనుషులతో తాగుబోతుల తో చేపించినంత మాత్రాన మా గౌరవం తగ్గదు. ఇంటి పరువును రోడ్డుకు ఎక్కించి పార్టీని తగలబెట్టి తాను చలి కాల్చుకాచుకోవాలని చూస్తున్నాడు. మా ఆత్మ గౌరవం కోసం మేము పోరాటం చేస్తే మా శవాయత్ర చేస్తున్నారు. మరి మహిళల ఆత్మగౌరవం కాలరాస్తు లైంగికంగా వేధిస్తున్న డి వి.నీ ఏం చేయాలి. ఒక మహిళా నాయకురాలు ఎంఎల్ఏ గా ఉన్న నియోజకవర్గంలో మహిళల శవయాత్ర చేయటం ఈ రాష్ట్ర చరిత్రలో రక్తాక్షరల తో రాయాల్సిన సందర్భం. రేపు తప్పకుండా డీవీ శవయాత్ర ఇల్లందులో మహిళలం చేసి చూపిస్తాం, అలాగే చెప్పుల దండలతో వూరెగిస్తాం అని శపథం చేస్తున్నాము. మహిళలపై దాడి చేస్తున్న డీవీ ఒకవైపు ఆత్మగౌరవం కోసం పోరాడే మహిళా కన్సిల్లర్స్ ఇంకోవైపు ఎవరిది న్యాయమో, ఎవరు కావాలో ఎమ్మెల్యే తేల్చాలి. ఒక్కని కోసం అందర్నీ ఒడులు కుంటారో లేదా అందరికోసం ఒక్కడిని వెలివెస్తారో పార్టీ పెద్దలు ఆలోచించాలి. ఇల్లందు రూపురేఖలు మార్చాననే డీవీ తన స్వంత డబ్బు ఒక్కరూప యి ఐనా ఈ అభివృద్ధిలో పెట్టాడా, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని తను చేస్తున్నానని నక్క పులివాతలు పెట్టుకున్నట్లు ప్రగల్భాలు పోతున్నాడు. కానీ బినామీ కాంట్రాక్ట్ అవతారం ఎత్తి అభివృద్ధి పెరా కోట్లు కాజేసి, భూ కబ్జాలు చేసి, అబద్ధాలు ప్రచారం చేయటం డి కే చెల్లింది. డివి నీ గద్దె దింపెవరకు మా పోరాటం ఆగదని ఆ ప్రకటనలో తెలిపారు.


తోట లలిత శారద్ | 6వ వార్డు కౌన్సిలర్ - ఇల్లందు
సీమల సుజాత | 15వ వార్డు కౌన్సిలర్ - ఇల్లందు
కొక్కు నాగేశ్వరరావు | 3వ వార్డు కౌన్సిలర్ - ఇల్లందు
వంకుడోత్ తార | 24వ వార్డు కౌన్సిలర్ - ఇల్లందు
సంద బిందు | 14వ వార్డు కౌన్సిలర్ - ఇల్లందు
సిరివెరు అనిత | 12వ వార్డు కౌన్సిలర్ - ఇల్లందు
పాబోలు స్వాతి | 18వ వార్డు కౌన్సిలర్ - ఇల్లందు
పత్తి స్వప్న | 19వ వార్డు కౌన్సిలర్ - ఇల్లందు

# సాగు చేస్తున్న గంజాయి పట్టివేత

## – ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన ఎస్ఐ రతీష్



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** మండల పరిధిలోని పాతూరు గ్రామలో ఓ ఇంటి పెరడులో గంజాయి సాగును ఎస్ఐ రతీష్ మంగళవారం రాత్రి పట్టుకున్నారు, ఎస్సై రతీష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలో గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో అప్రమత్తమైన ఎస్ఐ పోలీస్ శాఖ సిబ్బందితో మంగళవారం సాయంత్రం ప్రధాన రహదారిపై తనిఖీలు నిర్వహించగా పాతూరు గ్రామానికి చెందిన గోగ్గేల జనార్ధన్ అనుమానస్పదంగా కనిపించగా పోలీస్ సిబ్బంది అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించగా పారిపోవడానికి ప్రయత్నించాడు అప్రమత్తమైన ఎస్ఐ రతీష్ చకచక్యంగా నిందితుడిని పట్టుకున్నారు, తన వద్ద ఒక సంచిలో గంజాయి మొక్కలు కనిపించాగ ఇవి ఎక్కడివని ప్రశ్నించగా అదే గ్రామానికి చెందిన తనకు బాబాయి వరస అయినటువంటి గొగ్గేల హనుమంతు తన ఇంటి పెరడులో గంజాయి సాగు చేస్తున్నట్లు తెలిపారు, ఈ విషయాన్ని టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డికి తెలపగా బుధవారం ఆళ్లపల్లి మండలానికి చేరుకొని పాతూరు గ్రామంలో గంజాయి సాగు చేస్తున్న హనుమంతు ఇంటి వద్దకు చేరుకొని గంజాయి మొక్కలను పరిశీలించి వారి వద్ద ఉన్న 4.50కిలోల ఎండిగంజాయి 5 కిలోల పచ్చి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నామని వాటి విలువ సుమారు 1,34,000 ఉంటుందని తెలిపారు, గొగేల హనుమంతు, గోగెల జనార్ధన్ లపై ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు, ఈ సందర్భంగా సిఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని చెడు వ్యసనాల వలన వారి ఉజ్వల భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. గ్రామాలలో ఎవరైనా మాదకద్రవ్యాలు సాగుచేసిన విక్రయించిన వారి వివరాలను పోలీస్ శాఖ వారికి తెలియజేయాలని తెలియజేసినా వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అరుణ్ కుమార్ ఏఎస్ఐ వెంకట్ రెడ్డి నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు శ్రీను ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బాలాజీ నగర్‌లో బోరు మోటారు ఏర్పాటు

## తాగునీటి ఎద్దడిని ఎదుర్కొనే విధంగా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ముందస్తు చర్యలు

## – కృతజ్ఞతలు తెలిపిన బాలాజీ నగర్ గ్రామస్తులు

**ఇల్లందు, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** ఇల్లందు మండలం బాలాజి నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంజయ్ నగర్ ప్రాథమిక పాఠశాల ఎదురుగా గతంలో బోరు వేసిన దానికి మోటారు ఏర్పాటు చేయకపోవడం ద్వారా ఆ బోరు ఉపయోగం లేదు కానీ స్థానిక శాసన సభ్యురాలు హరిప్రియ నాయక్ బుధవారం సంబంధించిన శాఖ అధికారులతో మాట్లాడి బోరు మోటార్లు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయించారు శాసన సభ్యురాలు భానోత్ హరిప్రియ నాయక్ . ఇటీవల కాలంలో ఆ ప్రాంతానికి వెళ్ళినప్పుడు ప్రజలు ఎమ్మెల్యే కి విన్నపించుకున్న తరుణంలో తక్షణమే ఎంపీడీవో కి ఫోను ద్వారా ప్రజల నీటి అవసరాల నిమిత్తము మోటారు ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది, తక్షణమే అధికారులు స్పందించి, ఎమ్మెల్యే చొరవతో బోరు మోటర్ బిగిస్తున్న క్రమంలో స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్ , మండల కో ఆప్షన్ ఘాజి ,బాలాజీ నగర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ యాకుబ్బి , వార్డు నెంబర్లు,గ్రామ కో ఆప్షన్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాటలకే పరిమితం దళిత బంధు

## – పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్



**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో దళిత బంధు ఒక్కొక్క నియోజకవర్గానికి రెండో విడతలో 500 మందికి ఇస్తానని చెప్పి నెలలు గడుస్తున్నా నెరవేర్చడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైపోయిందని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ ఎద్దేవా చేశారు ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశంలో అభివృద్ధిలో దూసుకుపోతుందని స్టేజీల పైన మైక్లు ముందు చెప్పుకునే రాజకీయ నాయకులకు దళిత బందు పథకాన్ని దళితులకు ఇచ్చిన హామీని నెరవేర్చలేని ఈ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం దేశంలో దూసుకుపోతుందని చెబుతుంటే హాస్యస్పందంగా ఉందని అన్నారు.రాష్ట్రానికి తొలి దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి అన్న విధంగా ఈ దళిత బంధు పథకం కూడా అలాగే ఉందని అన్నారు. రాష్ట్రంలో దళిత బంధు మొదటి విడతలో భాగంగా కేవలం వంద మందిని ఎంపిక చేసి సర్కార్ చేతులు దులుపుకుందని అన్నారు సోమవారం అసెంబ్లీలో దళిత బంధు బడ్జెట్ కోసం ప్రవేశపెట్టిన 17,700 కోట్లు వెంటనే ప్రతి ఒక్క నియోజకవర్గానికి 5000 మంది లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏట రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు ప్రవేశపెడుతున్న అంకెల గారడి మాయమాటలతో మేడిపండు మాదిరిగా రంగుల ప్రపంచంగా మెగా బడ్జెట్ గా చూపించటం తప్ప నెరవేర్చటంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమై పోతుందే తప్ప నెరవేర్చలేని స్థితిలో ఉందని అన్నారు గత కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి అందించిన ఘనత అది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు

# 'డబుల్' ఇండ్లు అన్ని సౌకర్యాలతో అందించాలి

## – జిల్లా కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, ఫిబ్రవరి 8 (మనం ప్రతినిధి):** రెండు పడక గదుల ఇళ్లను అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ప్రారంభోత్సవానికి అందించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రామచంద్రపురం లో నిర్మించిన 200 రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలకు కల్పిస్తున్న సౌకర్యాల కల్పనపై కలెక్టర్ సంబంధిత అధికారులతో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా రెండు పడక గదుల ఇండ్లకు నిర్మిస్తున్న మరుగుదొడ్ల పైపులైన్ల పనులను, సంపు నిర్మాణాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలిస్తూ... పనులు వేగవంతంగా ఉండాలని నెలాఖరులో గా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పనులలో జాప్యం జరగరాదని అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని నిర్ణీత సమయంలో అందజేయాలన్నారు. ఈనెల 10వ తేదీ లోపు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని పూర్తి చేసిన నివేదికను మునిసిపాలిటీ తాసిల్దార్ కార్యాలయంలలో ప్రదర్శింప చేయాలని మున్సిపల్ కమిషనర్కు సూచించారు.రహదారుల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, విద్యుత్ లైన్ కొరకు పోల్స్ వేయించాలని స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని , రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాల వరకు నిర్మిస్తున్న రహదారిని వైకుంఠధామం వరకు కొనసాగించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.మిషన్ భగీరథ కనెక్షన్ ఇప్పించాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ తెలియజేశారు. కలెక్టర్ వెంట రోడ్లు భవనాల శాఖ అధికారి తానేశ్వర్, ఉప అధికారులు రాజేందర్, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి తాసిల్దార్ నాగ భవాని, హౌసింగ్ డిఇ సదానందం ఉన్నారు.

# మెడికల్ కళాశాల భవనాలను అందుబాటులోకి తేవాలి

## – కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, ఫిబ్రవరి 8 (మనం ప్రతినిధి):**జిల్లాలో వైద్య కళాశాల భవనాల పనులను వేగవంతంగా చేపడుతూ ద్వితీయ సంవత్సరానికి అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.బుధవారం కలెక్టర్ జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల భవనం పనులను సంబంధిత అధికారులతో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు అవగాహనతో చేపట్టాలని విద్యార్థులకు అన్ని అవసరాలను అందించే విధంగా ఉన్నతాధికారులను సంప్రదించి అవసరమైతే అదనంగా ప్రతిపాదనలు పంపించాలని అన్ని వసతులు ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.తొలుత వైద్య విద్యార్థుల హాస్టల్ నిర్మాణ పనులను ఆర్ అండ్ బి అధికారులతో సందర్శించి పరిశీలిస్తూ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలన్నారు అధికారులు పర్యవేక్షిస్తూ తగిన సూచనలు సలహాలు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం టీఎస్ ఎమ్ఐ డి సి ఆధ్వర్యంలో 37 కోట్లతో ఏడు బ్లాకులుగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల వైద్యశాల పనులను కలెక్టర్ సందర్శించి పరిశీలిస్తూ రోడ్స్ స్ట్రీట్ లైట్స్ పనులను కూడా వేగవంతంగా చేపట్టాలన్నారు ప్రిన్సిపల్ మెడికల్ కళాశాల అధికారులతో వైద్య కళాశాల పనులపై చర్చించాలని అందుకు తగిన సలహాలు సూచనలు పొంది అదనంగా ప్రతిపాదనలు చేపడుతూ అన్ని సౌకర్యాలు ఉండే విధంగా ముందస్తుగా పరిశీలించుకోవాలన్నారు.ఈ ప్రాంతంలో కేంద్రీయ విద్యాలయం జిల్లా పోలీస్ కార్యాలయం మెడికల్ కళాశాల నర్సింగ్ కళాశాల హాస్పిటల్ వంటి నిర్మాణాలు ఉన్నందున విద్యుత్ అంతరాయాలు కలగకుండా వైద్య కళాశాలకు దగ్గర్లో ప్రత్యేక విద్యుత్ సబ్స్టేషన్ నిర్మించేందుకు ఎకరం స్థలాన్ని అందజేయాలని తాసిల్దార్ ను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్ అండ్ బి ఈ ఈ తానేశ్వర్ డిప్యూటీ ఈ ఈ రాజేందర్ టీఎస్ ఎంఐడిసి ఈఈ ఉమా మహేష్ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తాసిల్దార్ నాగ భవాని తదితరులు ఉన్నారు.

# హాత్ సే హాత్ జోడో యాత్రలో మేము సైతం అంటున్న కాంగ్రెస్ నాయకులు



**పెద్దవంగర, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చీఫ్ రేవంత్ రెడ్డి పాదయాత్రలో పాల్గొనేందుకు మేము సైతం అంటూ పెద్దవంగర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెళ్లారు, బుధవారం రోజున మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి పాదయాత్రలో పాల్గొనడానికి బయలుదేరి వెళ్లారు, ఈ సందర్భంగా అధ్యక్షులు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వమే లక్ష్యంగా రాహుల్ గాంధీ ఏ విధంగా హాత్ సే హాత్ జోడోయాత్రను పూర్తి చేసిండో దానికి కొనసాగింపుగానే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే లక్ష్యంగా ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వం ఏర్పడ్డాక ఏ విధంగా ప్రజల సమస్యలను తీర్చాలనే ఉద్దేశంతో ప్రజలు, నాయకులు ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి ఈ యొక్క జోడయాత్రను విజయవంతం చేయాలని సూచించారు, టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు దాటిన ఇంతవరకు రైతు రుణమాఫీ ఊసే లేదని, నిరుద్యోగులకు భృతి ఇస్తామన్న కేసీఆర్ మాటలు నీటి మూటలుగానే మిగిలాయని, గిరిజన బంధు, గొల్ల కురుమలకు గొర్లు, ఇవన్నీ ఇవ్వకుండానే గొప్పలు చెప్పుకుంటున్నటువంటి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలనే ఉద్దేశంతో రేవంత్ పాదయాత్ర చేస్తున్నాడని ఈ యాత్రతోనైనా బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత రైతులు కోరుకునే సంక్షేమ పథకాలను తీసుకువస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు పూర్ణచందర్, ఉప్పలయ్య, దాసరి శ్రీను, సీతారాం నాయక్, జాను, హరికృష్ణ, సైదులు, జగ్గు నాయక్, వేణు, వెంకన్న, బాలాజీ, వినోద్, మల్లేష్, చెరుకు సత్యం, ముక్తార్ పాషా, సోమన్న, సంపత్, శ్రీనాథ్, ఎరుకల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

# పెండింగ్‌లో ఉన్న కల్యాణలక్ష్మి చెక్కులు వెంటనే పంపిణీ చేయాలి

## – తెలంగాణ గిరిజన సంఘం కురవి మండల కమిటీ డిమాండ్



**కురవి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** కురవి మండల కేంద్రంలో, తెలంగాణ గిరిజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో, కురవి ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేయడం జరిగింది అనంతరం జరిగిన కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు కిషన్ నాయక్ మాట్లాడుతూ, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ దరఖాస్తు చేసుకొని, సంవత్సరం పూర్తి అవుతున్న నేటి వరకు చెక్కులు ఇవ్వకుండా, లబ్ధిదారులకు ఇబ్బంది పెడుతున్నారని వారన్నారు, ప్రభుత్వం ప్రతిష్టంగా ప్రవేశపెట్టిన, కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకాలను, లబ్ధిదారులకు చేరే విధంగా కృషి చేయాలని వారు అన్నారు, ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను, వెంటనే, లబ్ధిదారులకు ఇవ్వాలని వారన్నారు, ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బాణోతు కిషన్ నాయక్, ధరమ్ షో తు గణేష్ నాయక్, రాజు నాయక్, లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# కంటి వెలుగును స్థానికులు సద్వినియోగం చేసుకోవాలి

## – తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య



**తొర్రూరు, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు. బుధవారం మండలంలోని జీకే తండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు పరీక్ష నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని, కంటి చూపును నిర్లక్ష్యం చేస్తున్న వారికి చైతన్యం పరచాలని సీఎం కేసీఆర్ ఆలోచన నుండి పుట్టింది కంటి వెలుగు అని అన్నారు.బాధితులకు పరీక్షలు నిర్వహించిన అనంతరం అక్కడే కళ్ళజోడును అందించడమే కాకుండా అవసరమే వారికి ఆపరేషన్లకు కూడా సిఫారసు చేసి వారికి సంబంధిత ఆసుపత్రిలో చేయించాలని అధికారులను సూచించారు.18 సంవత్సరాలు పైబడిన వారు ఆధార్ కార్డు సబ్ సెంటర్ లో కంటి పరీక్ష చేయించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హరికృష్ణ, స్థానిక సర్పంచ్ బానోత్ అచ్చమ్మ సోమ్లా నాయక్, డాక్టర్ శ్రీ చంద్ర, డీఈవో ఆనంద్, స్థానికులు చంద్రు చిన్యా,నెహ్రూ,ద్వాలి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన గ్రామ సర్పంచ్



**డోర్నకల్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** డోర్నకల్ మండలం వెన్నారం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులతో కలిసి సర్పంచ్ బోయినపల్లి వెంకన్న మధ్యాహ్న భోజనం చేశారు. బుధవారంనాడు మన ఊరు మనబడి కార్యక్రమంలో జరుగుతున్న పనులను గ్రామ సర్పంచ్ బోయినపల్లి వెంకన్న పర్యవేక్షించి, విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజన ఏర్పాట్లు విద్యార్థులను అడిగి తెలుసుకొని వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం సర్పంచ్ విద్యార్థులతో ముచ్చటిస్తూ మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, ప్రసాద్ నాగేశ్వరరావు ఉన్నారు.

# పేదలకు అండగా నిలవాలి

## –బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ పెదగాని సోమయ్య

**తొర్రూరు, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** పేద ప్రజలను గుర్తించి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని బిజెపి రాష్ట్ర నాయకులు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ పెదగాని సోమయ్య అన్నారు.పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన మంగళపల్లి యాకమల్లు ఇటీవల అకాల మరణం చెందారు. దీంతో బుధవారం పెదగాని కళావతి సోమయ్య (పీకేఎస్)ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్వింటా బియ్యంను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పెదగాని సోమయ్య మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల కోసమే పికేఎస్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని, పేదలకు ఆసరాగా నిలిచేందుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా బడుగు,బలహీన వర్గాల పేద ప్రజలకు అన్ని విధాల సహకారాలు



అందిస్తున్నామన్నారు.యువత, మేధావులు పేద ప్రజలను గుర్తించి సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జలగం వెంకన్న, వెంకటేశ్వర్లు,మంగళపల్లి రామస్వామి,మంగళపల్లి ఉప్పలయ్య, ప్రసాద్,మహంకాల సాయిమల్లు,వేల్పుల వెంకన్న, మంగళపల్లి కని పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం కోసమే కంటి వెలుగు

**పెద్దవంగర, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి అన్నారు. బుధవారం రోజున మండలంలోని బొమ్మకల్లు గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక సర్పంచ్ కేతిరెడ్డి దీపికతో కలిసి కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎంపీపీ,జెడ్పిటిసి మాట్లాడుతూ అందత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమం తీసుకురావడం ఎంతో ముందు చూపు కార్యక్రమమని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, అనంతరం ఎరసాని లక్ష్మి, దాసరి సుగుణమ్మలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించారు, మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీపీఎస్ పాఠశాలలో జరుగుతున్న నీటి సంపు, టాయిలెట్స్ పనులను పరిశీలించారు,ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు జాటోత్ నెహ్రూ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ ఎండి ఖుర్షీద్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపిటిసి బానోత్ రవీందర్, డాక్టర్ ఝాన్సీ, ఎంఈఓ రాము, ఏపిఎం నరేంద్ర కుమార్, ఆర్ ఐ





లస్కర్, నాయకులు శ్రీరామ్ సుధీర్, రెడ్డబోయిన గంగాధర్, గిరగాని ఐలయ్య, పసులేటి వెంకటరామయ్య, ఏరసాని రామ్మూర్తి, కుర్ర సమ్మయ్య, సిసి సుధాకర్, అంగన్వాడి టీచర్లు, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లోపంతో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం

**డోర్నకల్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం పేదోడి సొంతింటి కలను నెరవేర్చడానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశంతో చేపడితే సంబందిత కాంట్రాక్టర్ కనీస ప్రమాణాలను పాటించకుండా దుబ్బ ఇసుకను వాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణంలో నాణ్యత లోపం జరుగుతుంది. డోర్నకల్ మండలానికి చెందిన బోడ హరిలాల్ వెన్నారం ఇల్లు గ్రామంలో డబుల్ బెడ్ రూం కాంట్రాక్టు నిమిత్తం డోర్నకల్ మండలానికి చెందిన బోడ హరిలాల్ ఇండ్లు కట్టారు. కట్టుబాడి విషయంలో ఇసుక కలుపకుండా దాని స్థానంలో సిమెంట్ డస్టు ఉపయెగించి గత 5 రోజులు నుండి ఇండ్లు నిర్మించాడు అలా కట్టడం వల్లన ఇండ్లు నాణ్యత లోపించి అవి కూలే ప్రమాదం ఉంది అలాగే చాలా నష్టం జరిగే ప్రమాదం ఉంది అంతే కాకుండా వాటరింగ్ చేయడం లేదు, ఇట్టి అక్కడ పనిచేస్తున్న కూలీలను అడిగితే కాంట్రాక్టు చెపుతున్నాను. అధికారులు స్పందించి ఇట్టి కాంట్రాక్టుపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలిపారు.





# మార్చురీ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**మహబూబాబాద్, ఫిబ్రవరి 8 (మనం ప్రతినిధి):** జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి వెనక నిర్మించిన మార్చురీ గదినిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులతో బుధవారం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా 20 లక్షలతో చేపట్టిన మార్చురీ గది పునరుద్ధరణ పనులను కలెక్టర్ పరిశీలించారు అనంతరం కలెక్టర్ అధికారులను ఆదేశిస్తూ మార్చురీ గదికి వెంటిలేటర్స్ స్థానంలో ఎగ్జాస్టర్ ఫ్యాన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డుపై ఏర్పాటు చేసిన షట్టర్ ను తొలగింప చేయాలన్నారు.మార్చురీ లో నిర్మించిన మరుగుదొడ్లను తొలగింపచేయాలని వచ్చిన వాహనము ఫ్రీగా తిరిగేలా స్థలం ఉండాలన్నారు.గదులను పరిశీలించారు. గదులలో వెలుతురు వుండే విధంగా లైట్ల ను ఏర్పాటు చేయాలన్నారు.కలెక్టర్ వెంట టి ఎస్ ఎమ్ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారి ఉమా మహేష్ జిల్లా సాధారణ హాస్పిటల్స్ సూపర్డెంట్ శ్రీనివాస్ వైద్య విధాన పరిషత్తు పర్యవేక్షకులు వెంకట రాములు జనరల్ హాస్పిటల్ ఆర్ ఎం ఓ డాక్టర్ విజయలలిత వైద్య విధాన పరిషత్ ఆర్ ఎం ఓ వైదేహి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వెంకట్ లకావత్ తదితరులు పాల్గొన్నారు.



# పంచాయితీ కార్మికుల పాదయాత్రను జయప్రదం చేయాలి

**గార్ల, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** పంచాయతీ కార్మికుల కు ప్రభుత్వం ఇచ్చిన హామిలను నెరవేర్చాలని ఈ నెల 12 నుండి పాలకుర్తిలో ప్రారంభమై పాదయాత్రను జయప్రదం చేయాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ్ల అప్పిరెడ్డి కోరారు.బుధవారంనాడు గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్ తో జరుగుతున్న పాదయాత్ర గోడ పత్రికను స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్మికులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలలో వెట్టిచాకిరీ చేస్తున్న కార్మికుల ను పర్మినెంట్ చేయాలని, అర్హులైన బిల్ కలెక్టర్ లను పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కొరకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అధ్వర్యంలో 17 రోజుల పాటు సాగుతున్న ఈ పాదయాత్ర లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్మికులు రాజు, ప్రేమ్ కుమార్, ప్రేమ్ చంద్ ,శ్రీను, నరేష్, రాణా సచిన్ తదితరులు ఉన్నారు.



# గుర్రప్ప తండాలో కంటివెలుగు శిబిరం

**మరిపెడ, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుర్రప్ప తండా గ్రామ పంచాయతీ లో మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమం స్థానిక సర్పంచ్ బానోత్ రమేష్ ప్రారంభం చేశారు.ఈ రోజు కంటి వెలుగు శిబిరం లో 230 మంది కి పరీక్షించి 69 మందికి కళ్ల జోళ్ళు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో డాక్టర్ గుగులోతు రవి, డాక్టర్ వాణి, సూపెర్వైసోర్ కృష్ణ ఏ న్ ఎమ్ పద్మ, తులసి, ఆప్తాలమిక్ టెక్నిషన్, డీఈఓ షబానా,సెక్రటరీ బానోత్ కృష్ణ,ఆశాలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు



# శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

**హాలియా, ఫిబ్రవరి 8 (మనం న్యూస్) :** అనుముల మండలం, మారేపల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రథోత్సవం కార్యక్రమంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, సర్పంచ్లు గుండెబోయిన వెంకన్న, వెంకట్ రెడ్డి, రాములు, నరేందర్ రావు, రవీందర్ రెడ్డి, నాగరాజు, వెంకట్ రెడ్డి, సైదులు, మాజీ సర్పంచ్ గోన శ్రీనువాస్ రావు, దేవాలయ చైర్మన్ గడిద శ్రీకాంత్ , ఉపసర్పంచ్



ఏడుకొండలు, గ్రామ శాఖ అధ్యక్షులు మట్టపల్లి వెంకన్న తదితర ముఖ్య నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు..

